తీన్మార్
తెలుగు దినపత్రిక

# పంట వ్యర్థాల దగ్ధాలు తగ్గవా!

ప్రపంచంలోని అత్యంత కాలుష్య ఐదు నగరాల్లో నాలుగు దక్షిణాసియా నగరాలే. అవి లాహోర్, ఢిల్లీ, ముంబై, ఢాకా. ఈ నగరాల పొలిమేరల్లోని పొలాల్లో ధాన్యాన్ని వేరు చేసిన తరువాత మిగిలిపోయిన గడ్డి వంటి వ్యర్థాలను తగులబెడుతుండడం వాయు కాలుష్యం మరింత తీవ్రం కావడానికి దోహదమవుతోంది. ఈ వ్యర్థాల మంట నుంచి వచ్చే పొగమసి గాలి సాంద్రతలో 40% వరకు పేరుకుపోతున్నది. దీంతో గాలి వేగం తగ్గిపోతుంది. వర్షానికి కూడా ఆటంకం ఏర్పడుతుంది. సుదీర్ఘకాలం ఈ కాలుష్యాలు గాలిలో నిండి ఉ ండడంతో గాలి నాణ్యత క్షీణిస్తుందని శాస్త్రవేత్తలు అంచ నా వేస్తున్నారు. అయితే పంట వ్యర్థాల దహనాన్ని అరికట్టడానికి ప్రత్యామ్నాయ మార్గాలు వున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వాలు కూడా ఈ మేరకు ఆలోచిస్తున్నాయి. పంట వ్యర్థాలను వేరు చేయడానికి హ్యాపీ సీడర్ అనే యంత్రాలను వినియోగించవచ్చు. ఇది పొలాల నుంచి వ్యర్థాలను వేరు చేస్తూనే తదుపరి పంట విత్తనాలను కూడా నాటుతుంది. ఆ వ్యర్థాలను పొలంలోనే నశింప చేస్తుంది. పంట వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు తయారు చేయవచ్చు. అలాగే ఈ వ్యర్థాల నుంచి వెలువడే మెథేన్‌ను పరిశ్రమలకు వాడుకోవచ్చు. అయితే ఈ మేరకు సాంకేతిక సౌకర్యాలు అవసరమవు తాయి. బయోగ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేసి పంట వ్యర్థాలను వాటికి ముడి పదార్థంగా వాడవచ్చు. ఈ విధంగా వ్యర్థాలను విక్రయించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుంది. రసాయన ఎరువుల కన్నా ఈ సేంద్రియ ఎరువులు అందుబాటులోకి వస్తాయి. పంట వ్యర్థాలు ప్రయోజనకరమైనవిగా మారాలంటే ప్రభుత్వ పరంగా తగిన ప్రణాళికలు అవసరమవుతాయి.పంట వ్యర్థాలను తగులబెట్టడం ఆపివేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో పంట వ్యర్థాలను సేకరించి నిల్వ చేయడం సరైన పరిష్కారం. ఈ వ్యర్థాలను బయటకు తీయడం, రవాణా చేయడం రైతుకు శ్రమే. దీనికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించడం అవసరం. గత నవంబర్‌లో పంట వ్యర్థాల దహనాలు ఢిల్లీని ఎంత ఉక్కిరిబిక్కిరి చేశాయో మనకు తెలిసిందే. పంజాబ్, హర్యానా సహా ఉత్తరాది రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం నిరాఘాటంగా సాగుతోంది. ఒక్క పంజాబ్‌లోనే గత సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు 28 వేలకు పైగా పంట దహనాలు జరిగాయి. ఈ పంట దహనాల కాలుష్యంతో పాటు దీపావళి బాణసంచా కాల్పులతో ఢిల్లీతో సహా మొత్తం ఏడు నగరాల్లో కాలుష్యస్థాయి ఘనపు మీటర్‌కు 500 మైక్రోగ్రాముల స్థాయిని దాటేసింది.

వరి నుంచి ఇతర పంటల మార్పిడి

మిగతా పంటల కన్నా వరి గడ్డి వ్యర్థాలు భారీగా ఉండటం తో ఇతర పంటల సాగుకు రైతులు మళ్లడానికి ప్రోత్సాహకంగా హర్యానా ప్రభుత్వం ఎకరాకు రూ. 7000ను రైతులకు అందిస్తోంది. దీంతో పాటు వరిగడ్డి నిర్వహణకు అదనంగా ఎకరానికి మరో రూ. 1000 అందిస్తోంది. రానున్న రెండు మూడేళ్లలో వరి గడ్డి వ్యర్థాల దగ్ధాలను పూర్తిగా నివారిస్తామని హర్యానా ప్రభుత్వం వెల్లడించింది. ఇదిలా ఉ ండగా పంట వ్యర్థాల నివారణ, నిర్వహణ కోసం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఇంతవరకు రూ. 3333 కోట్లను పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు విడుదల చేసింది. ఈ మొత్తంలో పంజాబ్‌కు రూ. 1531 కోట్లు, హర్యానాకు రూ. 1006 కోట్లు కేటాయించింది. అయితే పంట వ్యర్థాలను దగ్ధం చేసే ప్రక్రియ తక్కువ గానే జరిగింది. పంట వ్యర్థాలను దగ్ధంచేయడాన్ని నివారించడానికి పంజాబ్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది. కోతల తరువాత పొలం లోనే పంట వ్యర్థాలు కుళ్లిపోయే వరకు నిల్వ చేస్తోంది. వ్యర్థాలను కంపోస్ట్ ద్వారా ఎరువులకు, వంటచెరకుగాను, పరిశ్రమలకు ముడి ఇంధనంగా వినియోగిస్తోంది. అయినాసరే ఉత్తరాది మొత్తం మీద ఈ సీజన్‌లో పంట వ్యర్థాల దహనాలు పంజాబ్‌లోనే ఎక్కువగా జరగడం గమనార్హం. మొత్తం 57,242 దగ్ధాల్లో 64% పంజాబ్‌లోనే జరిగాయి. హర్యానాలో అంతకు ముందు రెండేళ్లతో పోలిస్తే గత ఏడాది 71,304 దగ్ధాలు జరగ్గా, ఈ ఏడాది వాటిలో 67% వరకు తగ్గుదల కనిపించింది. అయినప్పటికీ పంట వ్యర్థాల దహనాలను పూర్తిగా తగ్గించడం వచ్చే రెండేళ్లయినా సాధ్యం కాకపోవచ్చు. పంట వ్యర్థాలను మట్టిలో కలిపి ఉండలుగా చుట్టి బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లకు ఇంధనంగా అందించడానికి పంజాబ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధంగా పంట వ్యర్థాల్లో 20% వరకు సద్వినియోగం చేసుకోవాలని ప్రయత్నిస్తోంది. ఇథనాల్ ఉత్పత్తికి వరిగడ్డినే ఉపయోగించాలను కుంటోంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్( ఐసిఎఆర్) అభివృద్ధి చేసిన పూసా 44 రకం వరి వంగడం దిగుబడి అధికంగా ఇస్తున్నా వ్యర్థాలు ఎక్కువగా ఉంటున్నాయన్న ఆలోచనతో వచ్చే సీజన్‌లో ఆ రకం వంగడాన్ని సాగు చేయకూడదని పంజాబ్ ప్రభుత్వం నిషేధించింది. ఈ రకం పంటను తదుపరి గోధుమ పంటను సాగు చేయడానికి ముందు అక్టోబర్ లో కోత కోసం మాత్రమే జూన్ మధ్యలో నాటుతారు. ఈ నేపథ్యంలో కన్‌ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఫౌండేషన్ పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని రైతులకు బహుముఖ వ్యూహ సాంకేతికతతో సహాయం అందిస్తోంది. పంట వ్యర్థాలను ఏ విధంగా నిర్వహించాలో సాంకేతికంగా చేసి చూపిస్తోంది. పంట గడ్డిని మట్టితో కలిపి ఉండలు చేయడం, పరిశ్రమలకు ఉ పయోగపడేలా మార్చడం, తదితర ప్రక్రియలను రైతులకు నేర్పిస్తోంది. ఈ విధమైన ప్రక్రియలు ఫతేహాబాద్ జిల్లాలో అనుసరిస్తున్నారు. దీని వల్ల ఈ సీజన్‌లో పంట వ్యర్థాలను దగ్ధం చేయడం 25% తగ్గింది. 2017 నుంచి ఈ ఫౌండేషన్ 'క్లీన్ ఎయిర్.. బెటర్ లైఫ్' అనే లక్ష్యంతో పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని 432 గ్రామాల్లో 88,000 మంది రైతులకు సహకరిస్తోంది. దీని వల్ల ఈ ప్రాంతాల్లో పంట వ్యర్థాల దహనాల్లో 80% వరకు తగ్గుదల కనిపిస్తోంది. 2018 నుంచి ఈ ఫౌండేషన్ పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని సహకార సంస్థలకు 947 సూపర్ సీడర్ యంత్రాలను ఉచితంగా అందజేసింది. పంజాబ్ లోని కాందహార్‌గఢ్ గ్రామాన్ని పరిశీలించగా దాదాపు 200 మంది వృద్ధ రైతులు గోధుమ విత్తడానికి ముందే వరి ధాన్యం గడ్డిని నిర్వహించడం కనిపించింది. అంటే 2017లో అత్యంత భారీ స్థాయిలో పంట వ్యర్థాల దహనం గ్రామంగా చెప్పుకునే ఈ గ్రామం ఇప్పుడు ఎలాంటి వ్యర్థాల దహనాలు లేని గ్రామంగా గుర్తింపుకు నోచుకుంది. చాలా మంది రైతులు సూపర్ సీడర్ మెషిన్లను ఉపయోగిస్తు న్నారు. రూ. 23,000 వరకు ధర పలికే ఈ మెషిన్‌ను అద్దె కింద తెచ్చుకుని వినియోగిం చదలచుకుంటే గంటకు రూ. 150 నామమాత్రపు ధర చెల్లించవలసి వస్తుంది.

# సేంద్రియ వ్యవసాయ యువ రైతు పొలాన్ని సందర్శించిన

– ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సైంటిస్టులు



రాజాపే, డిసెంబర్ 20(తీన్మార్ న్యూస్): జిల్లా స్థాయి తేనెటీగల పెంపకం అనంతరం రాజాపేట కు చెందినటువంటి యువరైతు ఠాకూర్ స్వరన్ పాల్ సింగ్ వ్యవసాయ క్షేత్రాన్ని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సైంటిస్టులు సందర్శించారు గత నాలుగున్నర సంవత్సరాల నుండి రైతు సేంద్రియ పద్ధతిలో మామిడి తోటను నిర్వహించడం మామిడి తోటతో పాటు అంతర పంటలను సేంద్రీయ విధానాల్లో పండించడం జరుగుతుంది. సైంటిస్టులు రైతు యొక్క అనుభవాలను రైతు చేసేటువంటి విధానాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. యువ రైతులు వ్యవసాయం పట్ల మక్కువ చూపడాన్ని వారు ప్రశంసించారు రైతుకు కావలసినటువంటి సూచనలు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో, ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ సైంటిస్టులు Dr మల్లారెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ సునీత, డాక్టర్ అరుణ, భువనగిరి జిల్లా ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్, డాక్టర్ మధు శేఖర్, జిల్లా సహాయక వ్యవసాయ సంచాలకులు డి.పద్మావతి, రాజాపేట వ్యవసాయ శాఖ అధికారి మాధవి, మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతికి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు, డిసెంబర్ 19(తీన్మార్ న్యూస్): ప్రతి సంవత్సరం రాష్ట్రపతికి హైదరాబాదులో శీతాకాలపు విడిది సందర్భంగా ఈ ఏడాది కూడా హైదరాబాదుకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది మూర్ము బుధవారం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో రాష్ట్రపతి పోచంపల్లికి చేరుకున్న సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాష్ట్రపతికి గణ స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన శ్రీ రంజన్ సిల్క్ సెంటర్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సర్వీస్ ను పునరుద్ధరించాలి

– నార్కట్ పల్లి డిపో మేనేజర్ కు వినతి పత్రం అందచేసిన ప్రజాప్రతినిధులు



నకిరేకల్ ప్రతినిధి, డిసెంబర్ 20(తీన్మార్ న్యూస్): నార్కట్ పల్లి డిపో పరిధి నుండి రామన్నపేట నుండి వేములకొండ వరకు వెళ్ళే ఆర్టీసీ బస్సును పునరుద్ధరించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని కోరుతూ నార్కట్ పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ, సూపరిండెంట్ నరసింహ లకి వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ నీర్నేముల, లక్ష్మాపురం సర్పంచ్ లు ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్ లు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములకొండ బస్సు వల్ల ఉదయం వేళలో వేములకొండ లక్ష్మాపురం, శోభనాద్రిపురం, నీర్నేముల గ్రామాల విద్యార్థిని, విద్యార్థులు మరియు ప్రయాణికులకు ఎందగానో ఉపయోగకరంగా ఉండేదని గత కొన్ని సంవత్సరాలుగా బస్సు రాకపోవటంతో కళాశాలలకు వెళ్ళే విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఏర్పడి రోజుకు 50 రుపాయల నుండి 100 రూపాయలు వెచ్చించి ఆటోలలో ఇతర ప్రయివేటు వాహనాలలో కళాశాలలకు వెళ్ళవలసి వస్తుందని డబ్బులు లేని రోజు కళాశాలకు రానటువంటి పరిస్థితులు ఏర్పడినాయని అన్నారు. గతంలో వేములకొండ నుండి వైదరాబాద్ కు వెళ్ళే బస్సువల్ల మండలంలోని ప్రయాణీకులతో పాటు చేనేత కుటుంబాలకు చెందిన కుటుంబాలు వారి జీవనోపాధి కొరకు పోచంపల్లి, హైదరాబాద్ కు చేనేత వస్త్రాలను ఎగుమతి చేసుకొని జీవనం సాగించే వారని విద్యార్థులకు, ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే వేములకొండ హైదరాబాద్ బస్సును పునరుద్దరణ చేయించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు. వారి వెంట శోభనాద్రిపురం వార్డు సభ్యులు ఎండి రషీద్, సంతోష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మోటే నర్సింహా భౌతికాయనికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



రామన్నపేట, డిసెంబర్ 20(తీన్మార్ న్యూస్): పట్టణంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోటే నరసింహ హఠాత్తుగా మరణించడం తో మండల కాంగ్రెస్ నాయకులు వారి భౌతికాయానికి పూలమాలనేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, ఎంపిటిసి మహమ్మద్ రెహాన్, నాయకులు మొహమ్మద్ నాసర్, జెల్ల వెంకటేశం, గోదాస్ పృథ్వీరాజ్, గొలుసుల ప్రసాద్, మోటే రమేష్, మోటే మహేష్, సాల్వేర్ ప్రవీణ్, లవణం సాయి, మహమ్మద్ రిజ్వాన్, గోదాసు సాయి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ సెంటర్ లో కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి

– ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్ల పంపిణి





నకిరేకల్ ప్రతినిధి, డిసెంబర్ 20(తీన్మార్ న్యూస్): నియోజకవర్గంలోని రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా సుభాష్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ కార్యక్రమం చేసిన కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గోదాస్ శిరీష పృథ్వి రాజ్, ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ బి వీరన్న, ఎంపిటిసిలు వనం హర్షిని చంద్రశేఖర్, మొహమ్మద్ రెహాన్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, మాజీ ఎంపిటిసి సాల్వేరు రోజాలింగం, మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు క్రాంతి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ అలీ, మండల కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ నాసర్, నాయకులు జెల్లా వెంకటేశం, మొహమ్మద్ అక్రమ్, మేడి శంకరయ్య, కొత్తపెల్లి అబ్రహం, కుమార్, కేశవ్ దాస్ వెంకటేశం, వినముల సందీప్, మొహమ్మద్ కరీం, ఎల్.ప్రవీణ్, గొలుసుల ప్రసాద్, మోటి రమేష్, పల్లపు రవి, మోటి మహేష్, మొహమ్మద్ అజార్, గోవర్ధన్, మహమ్మద్ రిజ్వాన్, లవణం సాయి, గోదాసు సాయి, అనిల్, ఉదయ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి



– సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బక్క రాంప్రసాద్

ఆలేరు, డిసెంబర్ 20(తీన్మార్ న్యూస్): ప్రభుత్వం గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సర్పంచ్ల ఫోరం ఆలేరు మండల అధ్యక్షులు బకరాం ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని రాఘవపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులందరూ గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఇలా అనేక పనులు అధికారుల ఒత్తిడితో నిర్వహించగా వాటికి బిల్లులు రాకపోవడంతో సర్పంచులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# ప్రధానో ఉపాధ్యాయుని సన్మానించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు





నేరేడుచర్ల, డిసెంబర్ 20(తీన్మార్ న్యూస్): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో గత 2018 జూలై నుండి పాఠశాలలో విశిష్ట సేవలు అందించి ప్రధానోపాధ్యాయుల బదిలీలలో పెంచికల్ దిన్నే ఉన్నత పాఠశాలకు వెళ్లిన ఎల్.శ్రీనివాసరావు నీ, బదిలీపై దిర్శించర్ల ఉన్నత పాఠశాల నుండి పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పాఠశాల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. మాజీ ఏస్ఎంసీ చైర్మన్, చిలక రాజు శీను, హాస్టల్ వార్డెన్లు చందులాల్, సైదులు, ఉపాధ్యాయులు, నర్స్ కుమారి, పద్మావతి సైదులు, రషీద్ ఖాన్, షరీ వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, అన్నపూర్ణ, నరసింహరావు, మాధవి, రవి, కృష్ణ ప్రసాద్, కళ్యాణి, స్రవంతి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

– డిఇఓ కు వినతి పత్రం ఇచ్చిన ఏఐటీయూసీ నాయకులు

కామారెడ్డి : ఏఐటీయూసీ అనుబంధ సంఘం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కామారెడ్డి డిఇఓ రాజుకు వినతి పత్రన్ని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులులతో కలిసి మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని, ఫ్లడింగ్ ఆర్డర్, వంట పత్రాలు ఇవ్వాలని, జిల్లాలో వేలాది మంది మధ్యాహ్న భోజన విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకం సక్రంగా నడపలేక పోవడానికి కార్మికులకు గత ప్రభుత్వము పెంచిన వేతనాలు అమలు చేయలేదని, మెనూ చార్జీలు పెంచాలని, పెరుగుతున్న ధరలు అనుగుణంగా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమన్నారు. ప్రధాన డిమాండ్లైన జిల్లాలో బకాయి ఉన్న బిల్లులను వేతనాలు వెంటనే మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని నిత్యవసర సరుకుల ధరలు అనుగుణంగా ఒక విద్యార్థికి 20 రూపాయలు స్లాబ్ రేట్లు ఇవ్వాలని, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, నిత్యవసర వస్తువులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, వంట పాత్రలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, సామాజిక భద్రత, ప్రమాద బీమా పథకం కల్పించాలని ప్రతినెల 5వ తారీఖు లోపు వేతనాలు బిల్లులు చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం కార్మికులకు 10,000 ఇవ్వాలని, కార్మికులకు గుర్తింపు డ్రెస్ కోడ్ అమలు తదితర డిమాండ్లతో కామారెడ్డి డీఈఓ రాజు కు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి చక్రపాణి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు దశరథ్, దుబాస్ రాములు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు రీజయుద్దీన్, సాయిలు, రేణుక కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాల లో బీఆర్ఎస్ పార్టీకి మరొక షాక్

– 9వ వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య రాజీనామా



చిట్యాల, డిసెంబర్ 20(తీన్మార్ న్యూస్): నల్లగొండ జిల్లా, చిట్యాల మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన వ్యక్తిగత కారణాలతో బీఆర్ఎస్ పార్టీకి సేవలు అందించలేక ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తన సహచరులతో, వార్డు ప్రజలతో చర్చించి భవిష్యత్తు నిర్ణయాన్ని ప్రకటిస్తానన్నారు. కౌన్సిలర్ గా వార్డును ఎంతో అభివృద్ధి చేశానని శాయశక్తుల మరింత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# స్వచ్ఛభారత్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు







**- చిట్యాల మండల కేంద్రంలో సెయింట్ మేరీ స్కూల్లో కార్యక్రమం**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20(తీన్మార్ న్యూస్): చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీ హైస్కూల్ నందు సిఆర్ఐడిఏ భారత ప్రభుత్వ వారి హైదరాబాద్ కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛభారత్ పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆ సంస్థ నుండి నిధులు ఏనుగు అమరేందర్ రెడ్డి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఐబిఏస్ఎం రాంచి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలైన డాక్టర్ బాసుదెబ్ సర్కార్, డాక్టర్ కే ఏ గోపీనాథ్ మరియు చిట్యాల మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి, విచ్చేసి విద్యార్థులకు స్వచ్ఛభారత్ కార్యక్రమం గురించి పరిసరాల పరిశుభ్రత గురించి వివరిస్తూ ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ కవర్లని వాడకుండా బట్టసంచిని వాడే విధంగా తల్లిదండ్రులకు తెలియజేయాలని వివరించారు. అనంతరం విద్యార్థులతో కలసి పాఠశాల ప్రాంగణంలో స్వచ్ఛభారత్ లో భాగంగా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు ఎంతో ఓపికగా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ & ప్రిన్సిపల్ గట్టు అలెగ్జాండర్ రెడ్డి, అరబిందో స్కూల్ ప్రిన్సిపల్ మహమ్మద్ జమీరుద్దీన్, పాఠశాల డైరెక్టర్లు బోళ్ల జానకిరామ్ రెడ్డి, సిలువేరు యాదగిరి, ఏనుగు యాదగిరి రెడ్డి గారు, ఏరుకొండ పద్మ గారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నర్రా భిక్షం రెడ్డి, ఆలీమొద్దీన్, హరికృష్ణ, లావణ్య, శోభారాణి, సునీత, అర్చన, పావని, స్వాతి, లక్ష్మి, శ్రీవేణి, విద్యార్దిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షమా? కంపెనీ పక్షమా?

**- ఎన్నికలు పెట్టాలనే వారికి సింగరేణి భవన్ లో మంతనాలెందుకు?**

**- గేట్ మీటింగ్ లలో ఏఐటియుసి నాయకుల సూటి ప్రశ్న.**



వార్త టుడే గోదావరిఖని డౌన్ డిసెంబర్ 20... సింగరేణి లో కొన్ని యూనియన్ లు ద్వంద్వ వైఖరి ని అవలంబిస్తూ యాజమాన్యం కు, ప్రభుత్వం కు సహకరిస్తూ డిసెంబర్ 27 న జరిగే ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వారు కార్మికుల పక్షమా? లేక కంపెనీ పక్షమా? అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు ప్రశ్నించారు. బుధవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 2ఏ, ఓసిపి 5 లలో జరిగిన గేట్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ యూనియన్ లను ఆహ్వానిస్తే కొన్ని యూనియన్ లు రాకుండా సింగరేణి భవన్ కు వెళ్లి డైరెక్టర్ లతో కూర్చుని మాట్లాడడం, అదేవిధంగా ఈ నెల 19 న కూడా హైదరాబాద్లో అధికారులతో సమావేశంమవడం వెనుక ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. సింగరేణి లో ఏఐటియుసి ఎవరితో పొత్తు లేదని ఒంటరిగానే పోటీ చేసి గెలిచె సత్తా ఉందని వారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 118 నియోజకవర్గాల్లో సిపిఐ, ఏఐటియుసి సహకరించి కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడ్డాయని వారు పేర్కొన్నారు. అందువల్ల న్యాయంగా సింగరేణి లో ఏఐటియుసి కి ఐఎన్టీయుసి మద్దతు ఇవ్వాలని, కాని ప్రభుత్వమొచ్చిందని ప్రగల్భాలు పలుకుతున్నారని వారు విమర్శించారు. అసలు సిసలు కార్మిక సంఘమేదో సింగరేణి ఉద్యోగులే తీర్పు చెపుతారని వారన్నారు. రాష్ట్రంలో రాజకీయంగా జరిగిన మార్పుకు బిఆర్ఎస్, టిబిజికేఎస్ పట్ల ఉన్నటువంటి తీవ్ర వ్యతిరేకత కారణాలని, ఇప్పుడు కూడా గని కార్మికులు టిబిజికేఎస్, ఐఎన్టీయుసి యూనియన్ లను నమ్మరని అవి సర్కార్ సంఘాలని కార్మిక వర్గం అంతా ఒక్కటై ఏఐటియుసి వెంటే నడుస్తారని, గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపిస్తారని వారు ఆశా భావం వ్యక్తం చేశారు. సింగరేణి లో అన్ని వేళలా అందుబాటులో ఉండే కార్యకర్తలు, నాయకత్వం ఉన్నటువంటి ఏఐటియుసి నె ఎన్నుకోవాలని వారు కోరారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ పేరుతో 1998 లో మొదలై సింగరేణి ఎన్నికలు కాలపరిమితి ముగియగానే సజావుగా నిర్వహించకుండా ఇటు యాజమాన్యం, అటు ప్రభుత్వం డిసిప్లిన్ తప్పుతున్నాయని వారు తప్పుబట్టారు. అన్ని యూనియన్ లు సమానమంటూనె అమలు పరచకపోవడం వల్ల ఏఐటియుసి ఒంటరిగా న్యాయ పోరాటం చేయవలసి వచ్చిందని వారు పేర్కొన్నారు. ఇప్పుడు హైకోర్టు తీర్పుకు కూడా గండి కొట్టే ప్రయత్నాలు జరుగడాన్ని వారు ఖండించారు. ఇంకా ఈ సమావేశాల్లో ఏఐటియుసి, సిపిఐ నాయకులు గౌతం గోవర్ధన్, సంకె అశోక్, మాదన మహేష్, కన్నం లక్ష్మి నారాయణ, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, నాగేందర్, ప్రభుదాస్, పర్లపెల్లి రామస్వామి, సోహేల్, ఏలేశ్వరం సత్యనారాయణ, సుధాకర్, తిరుపతి, చీకటి అంజయ్య, కారంపూడి వెంకన్న, గొడిశల నరేశ్, ఎం.ఎ.గౌస్, శనగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం ధరలు తగ్గించండి

**వ్యాపారులకు కేంద్రం వార్నింగ్**

భారతదేశంలో బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా బాస్మతీయేతర బియ్యం ధరలు ఆకాశన్నంటాయి. ప్రస్తుతం మార్కెట్‌లో బాస్మతీయేతర బియ్యం ఆ బియ్యం రకాన్ని బట్టి రూ.40 నుంచి 60 మధ్య పలుకుతోంది.సన్న బియ్యం ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. వారం పది రోజులుగా అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో క్వింటాలుకు వెయ్యిపైనే పెరిగి మునుపెన్నడూ లేని విధంగా సామాన్యులకు చుక్కలు చూపుతున్నాయి. దాంతో పెరుగుతున్న బియ్యం ధరలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. అందులో భాగంగా తాజాగా బియ్యం పరిశ్రమలకు కఠిన ఆదేశాలను జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం.

దేశీయ మార్కెట్ లో బాస్మతీయేతర బియ్యం ధరలు వేగంగా పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇందులో భాగంగానే బియ్యం ధరల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సెక్రెటరీ సంజీవ్ చోప్రా.. రైస్ ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమయ్యారు. బాస్మతీయేతర బియ్యం ధరలు అదుపులో ఉండేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని చోప్రా కోరారు. దేశంలో ఉన్న నాణ్యమైన బియ్యాన్ని ఓపెన్ మార్కెట్ సేల్స్ స్కీమ్ కింద 29 రూపాయలకే ప్రాసెసర్లకు అందజేస్తున్నారని, ప్రాసెసర్లు అదే బియ్యాన్ని మార్కెట్లో రూ.43 నుంచి 50 వరకు విక్రయిస్తున్నారని, దాన్ని దృష్టిలో ఉంచుకునే తాము ఆదేశాలు జారీచేస్తున్నామని సమావేశంలో సంజీవ్ చోప్రా చెప్పారు. గత జూలైలో బియ్యం ధరలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై నిషేధం విధించింది. ఎగుమతి సుంకాలను 20 శాతం వరకు పెంచింది. మరోవైపు.. బియ్యం ధరలు విపరీతంగా పెరగడంతో అమ్మకాలు పడిపోయినట్లు వ్యాపారులు చెబుతుండగా, ఇదే అదునుగా కొందరు మిల్లర్లు, ట్రేడర్లు మాయాజాలం ప్రదర్శిస్తున్నారనే విమర్శలున్నాయి. ఉన్న సన్న బియ్యాన్ని బ్లాక్ చేస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

# ప్రధానోపాధ్యాయురాలి సస్పెన్షన్ అక్రమం

కంటేశ్వర్: ప్రధానోపాధ్యాయురాలి సస్పెన్షన్ అక్రమం అని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డి.టి.ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బాలయ్య ప్రధాన కార్యదర్శి రాజన్న లు మాట్లాడుతూ..మోపాల్ మండలం పిఎస్ బోర్గాం (పి) పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి సస్పెన్షన్ అక్రమం, కావున జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించి ఆమె అక్రమ సస్పెన్షన్ను తొలగించి విధులలోకి తీసుకోవాల్సిందిగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ పక్షాన జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేయడం జరిగింది.మధ్యాహ్న భోజనం కలుషితానికి బాధ్యులను చేస్తూ ఈనెల 8న ఆమెను సస్పెండ్ చేయడం జరిగింది. ఈనెల 7న జరిగిన సంఘటనలో పాఠశాల నిర్వహణలో సదరు ప్రధానోపాధ్యాయురాలు లేదు, టిసి మీటింగు ఉన్నందున సహోపాధ్యాయునికి ఇంచార్జ్ బాధ్యతలు ఇచ్చి కాంప్లెక్స్ పాఠశాల జెడ్పిహెచ్ఎస్ బోర్గాం( పి) వెళ్లడం జరిగింది. అదే రోజు జరిగిన విద్యార్థుల అస్వస్థతకు బాధ్యులను చేస్తూ మండల విద్యాశాఖ అధికారి నివేదిక ను పేర్కొంటూ ఆమెను జిల్లా విద్యాశాఖ అధికారి సస్పెండ్ చేయడం జరిగింది. ఆమెను విధులలోకి తీసుకోవాల్సిందిగా, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ పక్షాన జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# చేనేత రంగం చేనేత కలలు వారసత్వంగా మరొకరికి ఇవ్వడం అభినందనీయం

**- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**- పోచంపల్లి సందర్శనకు వచ్చిన రాష్ట్రపతి**

**- సిల్క్ ఇండస్ట్రీస్ ను సందర్శన**




భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20(తీన్మార్ న్యూస్): చేనేత రంగంలో జరుగుతున్న కృషి గొప్పదని, చేనేత కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శీతకాలం విడిదిలో భాగంగా బుధవారం నాడు భూదాన్ పోచంపల్లి సందర్శనకు వచ్చిన భారత రాష్ట్రపతికి హెలిపాడ్ వద్ద రాష్ట్ర వ్యవసాయ, మార్కెట్టింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల




నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖల మంత్రి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కేంద్ర జవులి శాఖ కార్యదర్శి రచన షా, రాష్ట్ర చేనేత శాఖ కార్యదర్శి అలుగు వర్షిణ, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే ఘన స్వాగతం పలికారు. తొలుత రాష్ట్రపతి పోచంపల్లి లోని శ్రీ రంజన్ సిల్క్ ఇండస్ట్రీ ప్రొడక్షన్ కంట్రోల్ యూనిట్స్ సందర్శించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన పేవిలియన్ థీమ్ సందర్శించి నూలు నుండి వస్త్ర ఉత్పత్తి పరిణామక్రమాన్ని తెలియజేసే చేనేత స్టాళ్లను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆచార్య వినోబా భావే చిత్రపటానికి రాష్ట్రపతి పూలమాల వేసి అక్కడ ఏర్పాటు చేసిన వినోబా భావే ఫోటో ఎగ్జిబిషను తిలకించారు. మహిళలు చరఖాలతో నూలు వడకడాన్ని రాష్ట్రపతి పరిశీలించారు. అనంతరం సభా వేదికలో పాల్గొన్నారు. చేనేత రంగంలో కృషి చేస్తున్న అవార్డు గ్రహీతలు భోగ సరస్వతి, లోక శ్యామ్ కుమార్, కూరపాటి వెంకటేశం చేనేత రంగం పట్ల తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ప్రసంగిస్తూ ఈరోజు మిమ్మలనందరిని ఇలా కలవడం,



మీమధ్యలోకి ఇలా రావడం చాలా సంతోషంగా ఉందని, చేనేత రంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకారంగా ఉందని, 35 లక్షల మంది ప్రతిరోజూ తమ జీవనోపాధిని పొందుతున్నారని అన్నారు. తెలంగాణలో నేసిన వస్త్రాలు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచాయని, పోచంపల్లి, వరంగల్, గద్వాల, నారాయణపేట, సిద్ధిపేట వస్త్రాలకు ఒక ప్రత్యేకత ఉన్నదని, వీటికి జిఐ. టాగ్ రావడం జరిగిందని అన్నారు. చేనేత రంగాన్ని భవిష్యత్ తరాలకు తీసుకు వెళుతున్న మీరు నేసే చీరలను చూసి ఆనందం కలిగిందని, ఇది భారతీయ సంస్కృతిలో ఒక భాగమని అన్నారు. యు ఎన్ డబ్ల్యు టి ఓ ప్రపంచ పర్యాటక రంగంలో 2021 సంవత్సరంలో పోచంపల్లి ప్రాంతాన్ని పర్యాటక గ్రామంగా ప్రకటించడం పట్ల మనస్పూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని, సంస్కృతి పరంపర పరిరక్షణను, సాంప్రదాయాలను ముందుకు తీసుకెళుతున్నారని, శాస్త్ర సాంకేతిక రంగంలో మీ కృషి



ప్రశంసనీయమని, గురు శిష్య పరంపరను కొనసాగిస్తున్నారని, చేనేత రంగంలో కొత్త ఒరవడికి కృషి చేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. చేనేత రంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి అండగా ఉండాలని అన్నారు. చేనేత రంగంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నా ప్రాంతం నుండి కొంత మందిని ఇక్కడికి తీసుకువచ్చి చేనేత రంగం పని తీరును పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే అని సౌకర్యాలు వాడుకొని మీరు ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఫ్యాషన్ డిజైన్ రంగంలో పోచంపల్లి చేనేత కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయని, చేనేత కళను భావితరాలకు అందించడం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం హర్షణీయని, పోచంపల్లి చేనేత కార్మికులు ఇచ్చిన సలహాలను పరిగణనలోకి తీసుకుంటాను. పోచంపల్లి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

# రేపటినుండి ఒరిజనల్ గుర్తింపు కార్డు ఉంటేనే జీరో టికెట్

**- ఆర్టీసీ ఎండి సజ్జనార్**



హైదరాబాద్ (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని కొన్ని డిపోలకు చెందిన ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లతో ఆర్టీసీ ఎండి సజ్జనార్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎండి సజ్జనార్ మాట్లాడుతూ ఉచిత బస్ ప్రయాణ సౌక ర్యానికి మంచి స్పందన వస్తోంది. ఈ పథకాన్ని మహి ళలు, బాలి కలు, విద్యార్థిను లు, థర్డ్ జెండర్లు పెద్ద ఎత్తున ఉపయోగించుకుంటున్నారు. కొందరు మహిళలు తమ ప్రయాణ సమయంలో గుర్తింపు కార్డులు తీసుకు రావడం లేదని సంస్థ దృష్టికి వచ్చింది.

గుర్తింపు కార్డుల ఫొటో కాపీలను తెస్తున్నా రని, స్మార్ట్ ఫోన్‌లలో సాఫ్ట్ కాపీలు చూపిస్తున్నారని తెలిసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్, ఓటర్, డ్రైవింగ్, తదితర గుర్తింపు కార్డులను చూపించి జీరో టికెట్లను తీసుకోవాలని మహిళలను కోరుతున్నామన్నారు. ఫొటో కాపీలలు స్మార్ట్ ఫోన్ల లో చూపిస్తే ఉచిత ప్రయా ణానికి అను మతి ఉండదు. గుర్తింపు కార్డుల్లోనూ ఫొటో లు స్పష్టంగా కనిపించాలి. చాలా మంది ఆధార్ కార్డు ల్లో చిన్నతనం నాటి ఫొటో లు ఉన్నాయి. వాటిని అప్ డేట్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలకే ఈ స్కీమ్ వర్తిస్తుంది. ఇతర రాష్ట్రాల మహిళలు విధిగా చార్జీలు చెల్లించి టికెట్ తీసుకోవాలని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు. అతి తక్కువ టైంలోనే ఈ స్కీంను అర్థం చేసుకుని చాలా చిత్తశుద్ధితో సమర్థ వంతంగా ఈ స్కీంను విజయవంతంగా అమలు చేస్తో న్న టీఎస్ఆర్టీసీ సిబ్బందిని ప్రశంసించారు. ఓపిక, సహనంతో విధులు నిర్వర్తిస్తూ మర్యాదపూ ర్వకంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. జీరో టికెట్ల విషయంలో కొందరు మహిళలు నిర్లక్ష్యంగా ఉండొద్దని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా టికెట్ తీసుకో వాలని కోరారు. జీరో టికెట్‌ను జారీ చేస్తేనే ఆ చార్జీని టీఎస్ ఆర్టీసీకి ప్రభుత్వం రీయంబర్స్ చేస్తుందని స్పష్టం చేశారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువ గా ఉండే రూట్ బస్సుల్లో కొందరు ప్రమాదకర రీతిలో ప్రయాణం చేస్తున్నట్లు సంస్థ దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా చివరి ట్రిప్పు బస్సుల్లో ఫుట్ బోర్డు ప్రయాణంతో పాటు వెనుక లాడర్ పైన ఎక్కి ప్రయాణిస్తున్నారని చెప్పారు. ప్రాణాలను పణంగా పెట్టి ఇలా ప్రయాణించడం సరికా దని, రద్దీ సమయాల్లో తమ సిబ్బందికి సహకరించాలని ప్రయాణికులను కోరారు.

**త్వరలో 2050 కొత్త బస్సులు**

ప్రయాణికుల రద్దీకి అను గుణంగా కొత్త బస్సు లను అందుబాటు లోకి తీసు కురావాలని టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. అందులో భాగంగానే నాలుగైదు నెలల్లో దాదాపు 2050 కొత్త బస్సులు అందు బాటులోకి వచ్చే ప్లాన్ చేస్తున్నామన్నారు. అందులో 1050 డీజిల్, 1000 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. విడతల వారీగా ఆ బస్సులు వాడ కంలోకి వస్తాయని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

# యాసంగి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

కమ్మర్ పల్లి: మండలంలోని అమీర్ నగర్ లో బుధవారం రైతులు సాగుచేసిన యాసంగి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయిలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులు సర్వే నెంబర్ వారిగా రైతులు వేసిన పంటలను పరిశీలించి, ఆన్ లైన్ క్రాప్ బుకింగ్ చేయాలని ఆదేశించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. యాసంగి సీజన్లో ప్రతి రైతు విధిగా ఎకరాకు 10 కిలోల చొప్పున నాణ్యమైన జింక్ సల్ఫేట్ వాడటం వల్ల జింకు లోపాన్ని నివారించుకోవచ్చని సూచించారు.అదేవిధంగా చౌట్ పల్లి గ్రామంలో క్రాప్ బుకింగ్ సర్వేను భీమ్ గల్ ఏడిఏ కాంపాటి మల్లయ్య పరిశీలించారు.పంట నమోదు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని బద్దం లావణ్య, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సాయిరాం రాజ్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఐఎన్టియుసి/327 సెక్షన్ గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా బచ్చలకూరి వెంకటేశ్వర్లు



గరిడేపల్లి, డిసెంబర్ 20(తీన్మార్ న్యూస్): హుజూర్నగర్ నియోజకవర్గ విద్యుత్ సబ్ డివిజన్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ యొక్క మీటింగ్ లో గరిడేపల్లి మండల ఐఎన్టియుసి 327 సెక్షన్ మండల అధ్యక్షుడిగా బచ్చలకూరి వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలపై మరియు యూనియన్ బలంపేతంపై నిరంతరం కృషి చేస్తానని అన్నారు. నా యొక్క ఎన్నికకు సహకరించిన కె.వి.సురేష్, ధర్మారావు, రంగారావు, ఎన్.సైదులు, నాగరాజు, తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# లక్షలు వెచ్చించి.. నిర్లక్ష్యంగా వదిలేసి

వేములవాడ:ఆలయ పార్కింగ్ స్థలంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు, స్నానాల గదులు, దుస్తులు మార్చుకునే గదుల వంటివి నిర్మించారు. అయితే అవి ఏ మాత్రం భక్తులకు ఉపయోగపడటం లేదు. వాటి నిర్వహణ చేయలేక అన్నింటికీ తాళాలు వేయడంతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. రాజన్న ఆలయంలో మరో మూడు రోజుల్లో జరిగే శ్రీరామకల్యాణోత్సవాలకు లక్షల సంఖ్య భక్తులు వస్తారు. అయితే వారికి ఇబ్బందులు తప్పేటట్లు లేదు. మరుగుదొడ్లు, మూత్రశాలలు వంటి వాటికి తాళాలు వేయడంతో భక్తులు ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఆలయ పార్కింగ్ స్థలంలో దాదాపు రూ.5 లక్షలు వెచ్చించి భక్తుల కోసం మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించారు. మరో రూ. 10 లక్షలు వెచ్చించి స్నానాల గదులు, దుస్తులు మార్చుకునే గదులు వంటివి నిర్మించినప్పటికి ప్రస్తుతం అవన్నీ నిరుపయోగంగా మారాయి. జాతర సమయంలో భక్తుల కోసం మూడు రోజులు తెరిచి ఉంచారు. ఆ తరవాత వాటన్నింటికి తాళం వేశారు. అప్పటి నుంచి అవి తెరిచిన దాఖలాలు లేవు. గతంలో ఆలయంలో శని, ఆది, సోమవారాల్లో రద్దీ ఉండేది. ప్రస్తుతం ఏ రోజు చూసినా వేలాది మంది తరలి వస్తున్నారు. వీరు పార్కింగ్ స్థలంలో వాహనాలు నిలిపి స్వామివారి దర్శనానికి వెళ్తుంటారు. ఈ ప్రాంతంలోని మూత్రశాలలు, మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉండటంతో భక్తులు బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. మహిళల బాధలు వర్ణణాతీతం. స్వామివారి దర్శనానికి వేలాది మంది భక్తులు వస్తుంటారు. వీరు ఎక్కువగా పార్కింగ్ స్థలంలో వాహనాలు నిలిపి అక్కడే బస చేస్తారు. అయితే ఆలయ పార్కింగ్ స్థలంలో మౌలిక



వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా ఆలయ అధికారులు మూత్రశాలలు, మరుగుదొడ్లు తెరవడం లేదు. దీంతో అధికారుల తీరుపై భక్తుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతుంది. సోమ, ఆది వారాల్లో పార్కింగ్ స్థలం మొత్తం భక్తుల వాహనాలతో నిండిపోతుంది. కోడె మొక్కుల క్యూలైన్ పార్కింగ్ స్థలం నుంచి కొనసాగుతుంది. ఇంత మంది వస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. ఏటా రూ.కోట్లలో ఆదాయం సమకూరుతున్నా భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా పార్కింగ్ స్థలంలోని స్నానాల గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లను తెరవాలని భక్తులు కోరుతున్నారు. పార్కింగ్ స్థలంలోని మూత్రశాలలు, మరుగుదొడ్లు, స్నానాల గదులను భక్తుల సౌకర్యం కోసం తెరిపించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రెండు మూడు రోజుల్లో నిర్వహణ చర్యలు చేపట్టేందుకు సిబ్బందిని ఏర్పాటు చేస్తాం.

### ఉమ్మడి జిల్లా రైతులపై

# 8.85 కోట్ల అదనపు వ్యయం

ఆదిలాబాద్ :ప్యాకెట్ ధర రూ.853గా నిర్ణయించింది. గతేడాది పోలిస్తే ప్యాకెట్‌కు రూ.43 పెరిగింది. ఈ లెక్కన 8.85 కోట్ల భారం పడనుంది. గతంతో పోలిస్తే ఎరువులు, మందులు, కూలీల ధరలు పెరగడంతో పెట్టుబడి పెరిగిపోయిందని ఆందోళన చెందుతున్నారు. తాజాగా విత్తన ధర పెరగడంతో మరింత భారం పడనుంది. పత్తి పండించే రైతులు విత్తనాలను ప్రైవేటులోనే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పలు కంపెనీలు వివిధ రకాల విత్తనాలను మార్కెట్లో ప్రవేశపెట్టడంతో విత్తన ధరలపై కేంద్ర ప్రభుత్వం నియంత్రణ విధించింది. ఏటా విత్తన తయారీ తదితర ఖర్చులను లెక్కించి ప్రభుత్వం ధరను నిర్ణయిస్తుంది. ప్రభుత్వం ప్రకటించిన ధరకే కంపెనీలు విత్తనాలను విక్రయించాల్సి ఉంటుంది. మార్కెట్‌లో బీటీ-1, బీటీ-2 రకాలు అందుబాటులో ఉన్నా.. ఎక్కువ మొత్తంలో రైతులు బీటీ-2 విత్తనాన్ని సాగు చేస్తారు. జిల్లాలో సాగు ఎక్కువగా ఉండటంతో ఏటా 25 లక్షల పత్తి సంచులు(450 గ్రాములు) విక్రయాలు జరుగుతాయి. పత్తి సాగు చేసే రైతులు ఎకరాకు రెండు సంచుల విత్తనాన్ని ఉపయోగిస్తారు. ఈ లెక్కన జిల్లా సాగు విస్తీర్ణం మేరకు 25 లక్షలకు పైగా విత్తన సంచులు అవసరం ఉంటుంది. వందల రకాల్లో విత్తనాలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం బీటీ-2 పత్తి విత్తనాల సంచి ధర రూ.810 ఉంది. వచ్చే సీజన్‌లో ఒక సంచి రూ.853తో విక్రయించుకోవచ్చని కేంద్రం ప్రకటించింది. ఎక్కువ మొత్తంలో అవసరం ఉండటంతో ఏటా నకిలీ విత్తనాలు మార్కెట్లోకి వస్తున్నాయి. వీటిని అరికట్టేందుకు అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా



అడ్డుకట్ట పడటం లేదు. సీజన్ ప్రారంభానికి ముందే కుమురం భీం జిల్లాలో నకిలీ విత్తనాల నిల్వలను పట్టుకున్నారు. మేలు రకాలను ధ్రువీకరించిన డీలర్ల నుంచి కొనుగోలు చేయాలని అధికారులు అంటున్నారు. వచ్చే సీజన్‌లో ప్రతి విత్తన సంచిపై క్యూఆర్ కోడ్ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. ఈ కోడ్‌లో ఏ కంపెనీ, ఎప్పుడు తయారు చేసింది. లాట్ నెంబరు, విత్తన రకం తదితర వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. కొన్ని కంపెనీలు విక్రయించిన విత్తనాలు నాసిరకం అని తేలాయి. కంపెనీలు విక్రయించిన విత్తనాలతో రైతులకు నష్టం జరిగితే పరిహారం ఇప్పించేలా ఒప్పందం చేసుకోవాలని రైతు నాయకులు అంటున్నారు.

# నెరవేరని లబ్ధిదార్ల ఆశలు..



కాగజ్‌నగం:కాగజ్‌నగర్‌లోని రెండుపడక గదుల కేటాయింపుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నా.. అధికారులు వెనక్కి తగ్గడం లేదు. మరోవైపు పూర్తయిన ఇళ్ల సముదాయంలో ఎలాంటి మౌలిక వసతులు లేకపోవడంతో లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పేలా లేవు. ఇళ్లకు తలుపులు, కిటికీలు, విద్యుత్తు, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, మంచినీటి పైపులైన్ తదితర పనులు పూర్తి కావాల్సి ఉంది. నిధుల విడుదలలో జాప్యంతో గుత్తేదారు గతేడాది పనులను నిలిపి వేసి, ఇంకా ప్రారంభించలేదు. రెవెన్యూ, బల్దియా అధికారులు సంయుక్తంగా సర్వే చేపట్టి ఇటీవలే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయగా.. స్థానికుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. జిల్లాలో చాలాచోట్ల రెండుపడక గదులు 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్న చందంగా మారాయి. సిర్పూర్ నియోజకవర్గానికి నాలుగు వందల గృహాలతో పాటు, కాగజ్‌నగర్ అర్బన్ ఏరియా కింద 480, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని 400 రెండు పడక గదుల ఇళ్లు మంజూరయ్యాయి. గిరిజన ఆవాసాల్లో నిరుపేదల కోసం ఆసిఫాబాద్ నియోజకవర్గంలో మరో 250 గృహాలను మంజూరు చేశారు. కొన్నిచోట్ల టెండర్లు వేయడానికి గుత్తేదారులు ముందుకు రాలేదు. కొన్నిచోట్ల టెండర్ల దశ దాటినా పనులు నత్తనడకన సాగుతున్నాయి. కాగజ్‌నగర్ పురపాలిక పరిధిలో 480 రెండుపడక గదుల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.25.44 కోట్లు మంజూరు చేసింది. కాగజ్‌నగర్ మండలం బోరిగాం సర్వే నెం.139లో 21 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. 2018 ఆగస్టు 2న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. 20 బ్లాకుల్లో 480 జీ౦2 ఇళ్లను నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. 192 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా, అంతర్గత రహదారులు, ఇతర పనులు చేపట్టలేదు. వాటికోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాల్సి ఉంది. మరో 288 నిర్మాణాలు పిల్లర్ల దశకే పరిమితయ్యాయి. ఆ స్థలం తమదేనంటూ పలువురు కోర్టును ఆశ్రయించడంతో పనులు నిలిచిపోయాయి. కాగజ్‌నగర్‌లో రెండుపడకల గదుల ఇళ్ల నిర్మాణానికి కేటాయించిన స్థలం ఇరువైపులా ఆక్రమణలకు గురవుతోంది. ఏకంగా పలువురు ప్లాట్లు వేసి.. బాండ్ పేపర్లపై మీద విక్రయాలు జరుపుతున్నారు. ప్రభుత్వ స్థలంలోనే పలువురు ఎలాంటి అనుమతులు లేకుండానే పక్కా భవనాలు నిర్మిస్తున్నారు. రెవెన్యూ, డిస్కం, పంచాయతీ అధికారులు 'మాములు'గా వ్యవహరిస్తుండటంతో ఆక్రమణలకు అడ్డూఅదుపుల లేకుండాపోతోంది.

# పరిహారంపైనే.. అన్నదాతల ఆశలు



ఆదిలాబాద్ : జిల్లాలో గత వారంలో కురిసిన వడగళ్ల వానతో పంటలకు తీవ్ర నష్టం జరిగింది. జిల్లాలోని 18 మండలాల్లో అక్కడక్కడ వర్షం కురిసినా.. పంట నష్టం ఎక్కువగా బోథ్, నేరడిగొండ మండలాల్లోనే ఉంది. అధికారుల ప్రాథమిక అంచనాల మేరకు.. జిల్లాలోని 2,382 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. వానాకాలం సీజన్‌లో కూడా అధిక వర్షాలతో అపార నష్టం జరిగింది. అప్పుడు ప్రాథమిక అంచనాలు రూపొందించి అధికారులు నివేదికలు పంపించారు. అది అలా ఉండగానే.. తాజాగా ప్రస్తుత యాసంగిలో అకాల వర్షాలతో పంటలకు నష్టం జరిగింది. ఈ దఫా రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని ప్రకటించడంతో.. నష్టపోయిన రైతుల్లో ఆశలు చిగురించాయి. జిల్లాలోని రెండు మండలాల్లోనే వడగళ్ల వర్షం అధికంగా కురిసింది. బోథ్ మండలంలోని 21 గ్రామాల్లో, నేరడిగొండలోని 13 గ్రామాల్లో పంటలకు ఎక్కువ నష్టం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. పంట నష్ట పరిహారానికి సంబంధించిన మార్గదర్శకాలు రాగానే.. రైతుల వారీగా సర్వే చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆయా మండలాల్లో మొక్కజొన్న కాత దశలో ఉంది. వారం, పది రోజుల్లో చేతికి వస్తుందనుకుంటున్న తరుణంలో.. వడగళ్లతో మొక్కలు విరిగి నేలకొరిగాయి. గింజలు పూర్తిగా రాకముందే కర్రలు విరిగిపోవడంతో నష్టపోవాల్సి వచ్చింది. ఇతర పంటల్లోనూ ఇదే పరిస్థితి. వానాకాలం సీజన్ ప్రారంభంలో అధిక వర్షాలతో వాగులు పొంగడంతో అనేక గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయి. జిల్లా మొత్తంలో 363 గ్రామాల్లో 1.03 లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. 30 వేల మంది రైతులు నష్టపోయారు.. వాటికి పరిహారం వస్తుందనే ఆశతో అన్నదాతలు ఉన్నారు. యాసంగిలో జరిగిన పంట నష్టానికి సంబంధించి కౌలు రైతులను పరిగణనలోకి తీసుకునే అవకాశముంది. పంట ఏ రైతు సాగు చేస్తే వారికే నష్టపరిహారం అందించే యోచనలో ప్రభుత్వం ఉంది. సర్వేలో కౌలు రైతుల పేరు నమోదు చేస్తుండటంతో పరిహారం ఇస్తారనే ఆశతో ఉన్నారు. నష్టపోయిన వారిలో 30 శాతం మంది కౌలు రైతులే ఉన్నట్లు సమాచారం. నేరడిగొండ మండలం కుమారి గ్రామానికి చెందిన ఈ రైతు ప్రమోద్. యాసంగిలో నాలుగెకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. మరో పది రోజుల్లో కోతకు వచ్చేది.వడగళ్ల వర్షంతో మొక్కలు విరిగి కంకులు నేలరాలిపోయాయి. గింజల శాతం తక్కువగా ఉండటంతో వాటిని విక్రయించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిహారం వస్తే కొంతైనా మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# శిథిల భవనంలో ఇక్కట్లు

మంచిర్యాల:నిత్యం వందలాది మందితో కిటకిటలాడుతుంది. సంవత్సరానికి ఏడు వందలకు పైగా అన్ని రకాల కేసులు నమోదవుతుం టాయి. హైదరాబాద్ వంటి నగరాల్లో ఆదర్శ పోలీస్‌స్టేషన్లు, పిల్లలను ఆహ్లాదపరిచేలా సౌకర్యాలు కల్పిస్తున్నారు. మంచిర్యాలలో పట్టణ పోలీస్‌స్టేషన్, ట్రాఫిక్, మహిళా పోలీస్‌స్టేషన్, సీసీఎస్ విభాగం అన్ని పాత భవనాల్లో మగ్గుతున్నాయి. సరైన సౌకర్యాలు లేకపోవడంతో అధికారులతోపాటు సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. మంచిర్యాల పోలీస్‌స్టేషన్ ఆవరణ విశాలంగా ఉన్నప్పటికి భవనాలే ఎప్పుడు కూలుతాయో అన్నట్లుగా కన్పిస్తున్నాయి. అధికారులు మారినప్పుడల్లా పైపైన మరమ్మతులు చేస్తుండడంతో చూపునకు బాగానే కనిపిస్తున్నాయి. తేలికపాటి వర్షాలకే గోడలు తడిసి లోనికి నీరు చేరుతోంది. ఫైల్స్‌తోపాటు సాంకేతిక పరికరాల నిర్వహణ కష్టతరమవుతోంది. ఒక్కో గదిలో ముగ్గురు, నలుగురు కంటే ఎక్కువగా కూర్చోవడం కష్టమే. ఇక మహిళా పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వాది, ప్రతివాదుల కుటుంబసభ్యులంతా సయోధ్య కుదుర్చుకోవాలంటే చెట్లను ఆశ్రయించాల్సిందే తప్ప కౌన్సెలింగ్‌కు ప్రత్యేక గదులంటూ ఏమి లేవు. ఫింగర్‌ప్రింట్స్, సీసీఎస్ విభాగం అధికారులు, సిబ్బందికి స్థానిక డీసీపీ కార్యాలయంలో ఒక్కో గది కేటాయించడంతో వారు అక్కడ ఏదో మాదిరి సర్దుకుపోవాల్సిన పరిస్థితి నెలకొంది. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు సింగరేణి సంస్థ రూ. 3.5 కోట్ల సహకారం అందించడంతో అక్కడ ఇటీవల అధునాతన వసతులతో కూడిన భవనం అందుబాటులోకి వచ్చింది. అదే తరహా లో జిల్లాలోనూ సింగరేణి గనులు ఉన్నాయి. ఈ సంస్థ ద్వారా



నిధులు పొంది మంచిర్యాలలో పోలీస్‌స్టేషన్ నిర్మించవచ్చు. ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు చొరవ తీసుకుంటే స్టేషన్ నిర్మాణం పెద్ద సమస్య ఏమి కాదు. పోలీసు శాఖ ఆదాయం పెంచుకునే ఆలోచనలో పలుచోట్ల పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తోంది. అందులో భాగంగానే ఇటీవల ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ యాజమాన్యం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణను పెట్రోల్ బంకు కోసం ఎంపిక చేశారు. రైల్వేస్టేషన్ – బస్టాండు మార్గంతో పాటు మార్కెట్‌కు వెళ్లే దారికి కూడా దగ్గరగా ఉండడంతో ఇక్కడ పెట్రోల్ బంకుకు మంచి ఆదరణ ఉంటుందని భావించారు. ఇటీవలనే ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ నిర్వహణను హోంగార్డుల కోసం ఉంచిన భవనంలోకి తరలించారు. పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి వస్తోంది.

# సమ్మెతో స్తంభించిన జర్మనీ రవాణా రంగం

బెర్లిన్ : రైళ్లు, విమాన, ప్రజారవాణాకు చెందిన పలు ట్రేడ్ యూనియన్లు పిలుపునిచ్చిన దేశవ్యాప్త సమ్మె ప్రారంభమైంది. ఈ సమ్మె వారాంతపు ప్రయాణాలకు అంతరాయం కలిగించింది. అన్ని రైళ్లు, విమానాలు, బస్సులు నిలిచిపోయాయి. దీంతో దేశవ్యాప్తంగా ప్రజారవాణా స్తంభించింది. ప్రభుత్వంతో యూనియన్‌లు జరుపుతున్న చర్చల్లో ప్రతిష్టంభన నెలకొందని పలు ట్రేడ్ యూనియన్లు పేర్కొన్నాయి. దీంతో మూడో రౌండ్ చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. సమ్మెకు పిలుపునిచ్చినట్లు జర్మనీ అతిపెద్ద యూనియన్ వెర్డి తెలిపింది. బెర్లిన్ బ్రాండెన్‌బర్గ్ (బిఇఆర్) విమానాశ్రయం తప్ప దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాలపై సమ్మె ప్రభావంపడింది. విమానాల రద్దు, ఆలస్యం కారణంగా సుమారు నాలుగు లక్షల మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. హబ్, ఫ్రాంక్‌ఫర్ట్‌ల్లో అన్ని విమానాలు రద్దయ్యాయి. మరికొన్ని విమానాల షెడ్యూల్‌లో మార్పులు చేయబడ్డాయి. సమ్మె, దాని ప్రభావాలను ఊహించిన మ్యూనిచ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఇప్పటికే ఆదివారం విమానాలను నిలిపివేసింది. సోమవారం కూడా పలు విమానాలు రద్దయ్యాయి. సమ్మె కారణంగా ప్రధాన నౌకాశ్రయాలు, ఓడరేవుల వద్ద వాణిజ్య, ప్రయాణికుల రవాణా కూడా నిలిచిపోయింది. అలాగే రైళ్ల నెట్‌వర్క్ కూడా స్తంభించిపోయింది. అన్ని రైళ్లను నిలిపివేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. జర్మనీలోని ఏడు ప్రధాన రాష్ట్రాలు బాడెన్, వుర్టమ్ బెర్గ్, హెస్సే, లోయర్ సాక్సోనీ, రైన్‌ల్యాండ్-పాలటినేట్, సాక్సోని, బవేరియా, నార్త్‌రైన్ -వెస్ట్ ఫాలియాల్లో ప్రజారవాణా నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు ప్రభుత్వంతో ట్రేడ్ యూనియన్‌ల మూడో రౌండ్ చర్చలు



ప్రారంభమయ్యాయి. ఈ చర్చలకు రెండు యూనియన్‌లు దూరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలను పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ సమ్మెను "మనుగడకు సంబంధించిన అంశం " అని జర్మనీలోని అతిపెద్ద యూనియన్ అభివర్ణించింది.

దశాబ్దాల్లో జర్మనీలోనే అతిపెద్ద సమ్మెతో రవాణా రంగం తీవ్రంగా ప్రభావితమౌతుందని స్థానిక మీడియా తెలిపింది. తక్కువ వేతనం, ఎక్కువ పనిగంటలతో కార్మికులు అధిక ఒత్తిడి గురవుతున్నారని వెర్డి లేబర్ యూనియన్ అధ్యక్షుడు ఫ్రాంక్ వెర్నెక్ తెలిపారు. జర్మనీ వినియోగదారుల ధరల సూచీ ఫిబ్రవరిలో ఊహించిన దానికన్నా 9.3 శాతం పెరిగింది. వేతనాల పెరుగుదల లేకపోవడంతో ఈ సమ్మె మనుగడకు సంబంధించిన విషయంగా పేర్కొన్నారు.

## రిలయన్స్ జియో మరో ఆఫర్.. ? 198కే బ్రాడ్‌బ్యాండ్ సేవలు!

దిల్లీ: బ్రాండ్‌బ్యాండ్ వినియోగదారుల కోసం రిలయన్స్ జియో సరికొత్త ప్లాన్‌ను ప్రకటించింది. కేవలం ? 198 నెలవారీ రుసుముతో బ్రాండ్‌బ్యాండ్ సేవలు అందించనున్నట్లు తెలిపింది. పస్తుతం జియో బ్రాడ్‌బ్యాండ్ 30 ఎంబీపీఎస్ వేగంతో నెలవారీ ప్లాన్ ప్రారంభ ధర ?399గా ఉంది. కొత్తగా తీసుకొస్తున్న ? 198 ప్లాన్‌తో జియో తన వినియోగదారుల పరిధిని మరింత విస్తరించుకోవాలని భావిస్తోంది. ప్రస్తుతం బ్రాడ్‌బ్యాండ్‌బ్యాకప్ ప్లాన్ పేరుతో పరిచయం చేసిన ఈ ప్లాన్‌లో యూజర్లు 10 ఎంబీపీఎస్ వేగంతో ఇంటర్నెట్ సేవలు పొందొచ్చు. ఈ ప్లాన్ తీసుకున్న యూజర్లు అదనంగా ? 21 నుంచి ? 152 వరకు చెల్లించి ఒక రోజు నుంచి ఏడు రోజుల పాటు తమ ఇంటర్నెట్ వేగాన్ని 30 ఎంబీపీఎస్ నుంచి 100 ఎంబీపీఎస్ వరకు పెంచుకోవచ్చని జియో వెల్లడించింది. "వినియోగదారులు ఇంటర్నెట్ అవసరాలను జియోకు బాగా తెలుసు. ఇంట్లో కూడా వారికి మెరుగైన బ్రాండ్‌బ్యాండ్ సేవలు అందించేందుకు ఇప్పటికే జియో ఫైబర్ బ్యాకప్‌ను తీసుకొచ్చాం. కొత్తగా తీసుకొస్తున్నజియో బ్యాకప్ ప్లాన్‌తో వినియోగదారులు ఇంట్లో ఉండే సమయంలో తక్కువ ధరకే ఇంటర్నెట్ సేవలను అందించాలని కంపెనీ భావిస్తోంది" అని జియో ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం జియో బ్రాడ్‌బ్యాండ్ 30 ఎంబీపీఎస్




వేగంతో నెలవారీ ప్లాన్ ప్రారంభ ధర ?399గా ఉంది.

కొత్తగా తీసుకొస్తున్న ? 198 ప్లాన్‌తో జియో తన వినియోగదారుల పరిధిని మరింత విస్తరించుకోవాలని భావిస్తోంది. ప్రస్తుతం బ్రాడ్‌బ్యాండ్ విభాగంలో 30.6 శాతం మార్కెట్ వాటాతో జియోకు 84 లక్షల మంది వినియోగదారులు ఉన్నారు.

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధం.. రంగంలోకి 'అణు' తూటాలు..!

రష్యా – ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచానికి ముచ్చెమటలు పోయిస్తోంది. రేడియో ధార్మిక ఆయుధాల వినియోగానికి ఇరుపక్షాలు సిద్ధమైపోయాయి. ఓ పక్క రష్యా ఇసికందర్ అణు క్షిపణులను బెలారస్ తరలించగా.. మరోవైపు బ్రిటన్ డిప్లిటెడ్ యూరేనియంతో చేసిన తూటాలను ఉక్రెయిన్‌కు సరఫరా చేసేందుకు సిద్ధమైపోయింది. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నిప్పులు చెరిగారు. ఉక్రెయిన్‌కు అణు పరికరాలను అందిస్తున్నారని ఆరోపించారు. బ్రిటన్ గనుక వీటిని ఉక్రెయిన్‌కు అందిస్తే తమదైన శైలిలో స్పందించాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఆయుధాలు వాడితే కొన్ని వందల కిలోమీటర్ల మేరకు రేడియోధార్మికత విస్తరించి ప్రజల ప్రాణాలను కబళించనుంది. అక్కడి గాలి, నీరు విషపూరితంగా మారిపోనున్నాయి. డర్టీ బాంబువలే విస్ఫోటాలు తక్కువ ఉన్నా.. తదనంతర పరిణామాలను అక్కడి ప్రజలు తరాల తరబడి అనుభవించే ప్రమాదముంది. అణ్వాయుధాలు తయారు చేయడానికి యూరేనియం వినియోగిస్తారు. ఇది యూ-238 రూపంలో ఉంటుంది. దీనిలో 0.72శాతం మాత్రమే యూ-235 యూరేనియం ఉంటుంది. ఇది మాత్రమే అణ్వాయుధాల్లో వాడతారు. ముడి యూరేనియంను శుద్ధిచేసి దీనిని వెలికి తీస్తారని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఐఏఈఏ వెబ్‌సైట్ పేర్కొంది. ఈ



క్రమంలో వచ్చే ఉప ఉత్పత్తిని డిప్లిటెడ్ యూరేనియం అంటారు. ఇది అణు విచ్ఛిత్తిని సృష్టించలేదు. కానీ, చాలా దళసరిగా ఉంటుంది. సాధారణంగా లెడ్ వంటి లోహాల కంటే బలంగా ఉంటుంది. దీంతో ప్రొజెక్టైల్స్ (భారీ తూటాలు) తయారీకి ఇది చాలా అనువైంది. డిప్లిటెడ్ యూరేనియం అమర్చిన తూటాను పేల్చితే ఓ బలమైన ఆయుధం వలే పనిచేస్తుంది. ఈ క్రమంలో ట్యాంకులకు అమర్చే బలమైన లోహ కవచాలను కూడా చీల్చుకొని వెళుతుంది. దీనికి తోడు అది కొన్ని వందల డిగ్రీల సెంటీగ్రేడ్ వేడిని అందుకొంటే స్వయంగా మండుతుంది.

# వామ్మో జ్వరాలు..!

అనంత :చలికాలం పూర్తయి వేసవి ప్రారంభమవుతోంది. ప్రకృతిలో పలుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించకపోవటం, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత లేకపోవడం, కాలువలు శుభ్రం చేయకపోవడం వంటి సమస్యలున్నాయి. ఈ క్రమంలో ప్రజలు పెద్దఎత్తున జ్వరాలబారిన పడుతున్నారు. గడిచిన వారం రోజుల్లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు నిర్వహించిన ఇంటి ఇంటి సర్వేలో అనంతపురం జిల్లాలో 2,876, శ్రీసత్యసాయి జిల్లాలో 2221 కేసులు నమోదయ్యాయి. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి, వైరల్ ఫీవర్ వంటి తదితర వాటి బారినపడిన బాధితులు ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలలకు పరుగులు తీస్తున్నారు. ప్రజలు కొంతమంది ప్రైవేట్ వైద్యులు, ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా వారు వివిధ పరీక్షలు చేయిస్తూ మెరుగైన వైద్యచికిత్సల పేరుతో అధిక ఫీజులు దండుకుంటున్నారు. మార్చి నుంచి జులై వరకు కాలానుగుణ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు చెబుతున్నారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో శరీరంలో సహజంగా కొన్ని మార్పులు వస్తాయని, వీటికి అనుగుణంగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించడంతో పాటు ఆహార అలవాట్లను మార్చుకుంటే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో జీర్ణవ్యవస్థకు సంబంధించి డయేరీయా, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం పడటం, ఆకలి కాకపోవటం, జాండీస్, టైఫాయిడ్, మలేరియా, డెంగీ, చిన్న పిల్లలకు గొంతునొప్పి, గొంతువాపు, నిమోనియా, ఊపిరితిత్తుల సమస్యలు, చెవిలో చీముకారడంతోపాటు శ్వాసకోస సమస్యలు వస్తాయని వైద్యులు వివరిస్తున్నారు.

# తరలింపు సరే.. పరిహారం ఏది



మంచిర్యాల : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు నీరందించాలనే ఉద్దేశ్యంతో నిర్మించ తలపెట్టిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు కథ కంచికి చేరింది. ప్రాజెక్టు నిర్మాణ పైపులను కాంట్రాక్టర్ తరలిస్తుండడం వివాదంగా మారింది. నెన్నెల మం డలం మైలారంలో పైపులు నిల్వ చేసేందుకు రైతు లు వారి భూములను లీజుకు ఇచ్చారు. పైపులు నిల్వ ఉన్నంత కాలం ఎకరానికి రూ.25వేల చొప్పున పరిహారం చెల్లించేందుకు కాంట్రాక్టర్ రైతులతో ఒప్పందం చేసుకున్నాడు. రైతులకు సాగు నీరం దించే ప్రాజెక్టు లేకుండా పోగా, సంవత్సరాల తరబడి పైపులు నిల్వ చేసిన వ్యవసాయ భూముల్లో పరిహారం ఇవ్వకుండా తరలించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండ లం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నదిపై 2007లో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. మొత్తం 21 ప్యాకేజీలతో రూ.38వేల కోట్లతో ప్రాజెక్టు నిర్మించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు నీరందించాలని ప్రణాళికలు రూపొందిం చారు. తుమ్మిడిహెట్టి నుంచి మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు 70 కిలోమీటర్ల మేర కాలువలు తవ్వాల్సి ఉంది. ప్యాకేజీ 5లో 17.9 కిలో మీటర్ల పైపులైన్ నిర్మాణంలో భాగంగా 3.6 డయామీటర్ ఎంఎస్ పైపులు వాడాల్సి ఉంది. తుమ్మిడి హెట్టి బ్యారేజీ నిర్మాణం కాకముందే పైపులైన్ కోసం 4.9 కిలోమీటర్ల మేర కాలువలు తవ్వారు. మరో 13 కిలోమీటర్ల పైపులైన్ వేయాల్సి ఉంది. ఇందుకు రూ.350 కోట్లు వెచ్చించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టుల రీ డిజైనింగ్‌తో కాళేశ్వరం ప్రాజెక్ట్ తెరపైకి రావడంతో ప్రాణహిత ఆగిపోయింది. అప్పటి వరకు జరిగిన నిర్మాణ ఖర్చులు ప్రభుత్వం చెల్లించింది. ప్రాజెక్టు ఆగిపోవడంతో రూ.350 కోట్ల విలువైన సుమారు 800 పైపులను ఇక్కడి నుంచి తరలిం చాలని నిర్ణయించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి మూడో టీఎంసీ ఎత్తిపోసేందుకు ఎల్లంపల్లి వరద కాలువకు 20 కిలోమీటర్లు, మిడ్ మానేరు నుంచి మల్లన్న సాగర్ వరకు 25 కిలోమీటర్ల మేర పైపులైన్ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల కోసమే కొద్ది రోజులుగా మంచిర్యాల జిల్లా నుంచి పైపులను వాహనాల్లో తరలిస్తున్నారు. నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన రైతు కొమ్ము నాగయ్య కాంట్రాక్టర్ పరిహారం చెల్లించాల్సి ఉందని అతడి కొడుకు మహేష్‌తో కలిసి ఇటీవల లారీలను అడ్డుకున్నాడు. 2017 వరకే రెండు ఎక రాలకు లీజు డబ్బులు చెల్లించారని, ఇప్పటి వరకు భూమిని వాడుకుని పరిహారం చెల్లించడం లేదని నిరసన వ్యక్తం చేశాడు. లారీల రాకపోకలతో గ్రామంలో విద్యుత్ వైర్లు తెగిపోవడం, రోడ్లు దెబ్బతింటున్నాయని ప్రజలు పలుమార్లు నిరసన తెలపడంతో పంచాయతీకి రూ.5 లక్షలు నష్టపరిహారం కింద కాంట్రాక్టరు చెల్లించాడు. అయితే భూములు లీజుకు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించకపోవడం వివాదంగా మారింది. పరిహారం కోరుతున్న రైతులను కాంట్రాక్టర్ కొందరు నాయ కులతో కలిసి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. లారీలను అడ్డుకుంటే కేసుల్లో ఇరుక్కోవలసి వస్తుందని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని రైతులు వాపోతున్నారు. పైపుల కోసం లీజుకు ఇచ్చిన రెండెకరాలకు డబ్బులు రూ.లక్ష చెల్లించకపోగా, సర్వే నెంబర్ 294లోని మరో 7.30 ఎకరాల భూమి వృథాగా మారింది. గతంలో వేసిన పైపులు తొలగించడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వాటిలో వర్షాకా లంలో నిలిచిన నీరంతా సమీపంలోని లీజుకు ఇవ్వని భూమిలో ప్రవహిస్తోంది. దీంతో ఆ భూమి వ్యవసాయానికి పనికి రాకుండా పోయింది. నీరు రాకుండా చేయాలని కోరినా కాంట్రాక్టరు వినిపించు కోకపోగా బెదిరింపులకు పాల్పడుతున్నాడు. స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు.

# నిర్లక్ష్యం వీడితేనే స్వచ్ఛత



చెన్నూరు:పురపాలక సంఘాల్లో పూర్తి స్థాయి డంపింగ్ యార్డులు లేక చెత్త నిర్వహణ లక్ష్యం నెరవేరడం లేదు. కొన్ని చోట్ల చెత్త సేకరణకే ఇబ్బందులు పడుతున్నారు. పాత పురపాలక సంఘాల్లో పరిస్థితి కొంతమెరుగ్గా ఉన్నా.. కొత్తవాటిలో దయనీయ పరిస్థితి ఉంది. చాలా పట్టణాల్లో రహదారుల పక్కన, ఖాళీ స్థలాల్లో చెత్త పారబోసి కాల్చివేస్తున్నారు. దీంతో వాతావరణంలో కాలుష్యం ఏర్పడుతోంది. కొన్ని జిల్లా కేంద్రాల్లో నేటికి డంపింగ్‌యార్డుల పనులు పూర్తి కాకపోవడంతో సేంద్రియ ఎరువుల తయారీ నిలిచింది. నిత్యం పేరుకుపోతున్న చెత్తకు పరిష్కారం చూపేందుకు బయోమైనింగ్ విధానం అమలుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పురపాలికలకు ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధానం అమలులో బల్దియాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. స్వచ్ఛభారత్ మిషన్(అర్బన్) 2.0లో భాగంగా పురపాలికల్లో జీరో డంపింగ్ స్థలాల సాధనే లక్ష్యంగా బయోమైనింగ్ విధానాన్ని అవలంభించనున్నారు. సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కాంపోనెంట్ కింద వీటికి నిధులు సమకూర్చనున్నారు. బయోమైనింగ్ కోసం టెండర్లు నిర్వహించి ఏజెన్సీలకు బాధ్యతలు అప్పజెప్పనున్నారు. ఒక మెట్రిక్ టన్ను చెత్త పాతిపెట్టేందుకు రూ.550 చొప్పున చెల్లించనున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు లక్ష మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోతుండగా బయోమైనింగ్ ప్రక్రియకు రూ.5 కోట్లపైనే ఖర్చు చేయనున్నట్లు అంచనా.. 2024 సంవత్సరానికల్లా ఈ ప్రక్రియను అన్ని బల్దియాల్లో చేపట్టి పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. ఇంకా ఎక్కడా టెండర్ల ప్రక్రియ నిర్వహించకపోవడం చూస్తుంటే అధికారుల పనితీరుకు అద్దంపడుతోంది. పట్టణాల్లో డంపింగ్ యార్డుల ప్రక్షాళనలో భాగంగా ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఘనవ్యర్థాల సమస్య పరిష్కరించేందుకు బయోమైనింగ్ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం భావించింది. భారీగా పేరుకుపోతున్న చెత్తను భూమి లోపల పాతిపెట్టేందుకు యంత్రాల సాయంతో పెద్దపెద్ద గుంతలు తీస్తారు. వీటిలో సేకరించిన చెత్తను పొరలు పొరలుగా పేర్చి అది కరిగిపోయేలా చేస్తారు. ఇలాచేస్తే భారీగా పేరుకుపోతున్న చెత్త సమస్య కొలిక్కిరానుంది. ఉమ్మడి జిల్లాలోని ఒక్క ఆదిలాబాద్‌లో పైలట్ ప్రాజెక్టుగా ఈ ప్రక్రియను ప్రారంభించారు. ఇక్కడ ఇది విజయవంతమైతే అన్ని పురపాలక సంఘాల్లో బయోమైనింగ్ పద్ధతి ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. కానీ స్థలాల సమస్య వేధిస్తోంది. ఈ తరుణంలో గడువులోగా బయోమైనింగ్ ప్రక్రియ మొదలు పెట్టేందుకు బల్దియాలు నిర్లక్ష్యం వీడాల్సిన అవసరముంది. ఆదిలాబాద్ పురపాలక సంఘంలో బయోమైనింగ్ విధానాన్ని ప్రారంభించారు. ఈ యంత్రంలో పేరుకుపోయిన చెత్తను వేస్తే అది వివిధ రకాల వ్యర్థాలను వేరు చేస్తోంది. అన్ని వేర్వేరుగా సేకరించి సేంద్రియ ఎరువు తయారు చేస్తారు. తరువాత ఎందుకూ పనికిరాని వ్యర్థాలను భూమి లోపల పెద్ద గోతులు తీసి పొరలు పొరలుగా పాతిపెడతారు.

# భూకబ్జాదారులపై టాస్క్‌ఫోర్స్ నజర్!




వరంగల్ : తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ రెండో అతిపెద్ద నగరం. మహానగరంగా మారింది.. స్మార్ట్‌గా అభివృద్ధి చెందుతోంది.. దీంతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి.. భూకబ్జాలూ పెరిగిపోతున్నాయి.. స్థలం కనిపిస్తే చాలు కొందరు కన్నేస్తున్నారు. చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని నకిలీ పత్రాలు సృష్టిస్తున్నారు. భూవిక్రయాలు జరుపుతున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి దందాలు బాగా పెరిగిపోయాయి. వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్‌కు భూవివాదాలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయి. వీటికి చెక్ పెట్టడానికి టాస్క్‌ఫోర్స్‌ను రంగంలోకి దింపారు. భూకబ్జాలపై దృష్టి సారించిన పోలీసులు కబ్జాదారుల వివరాలు సేకరిస్తున్నారు. వరంగల్ నగరంలోని ఏడు ఠాణాల పరిధిలో భూవివాదాలపై కేసులు నమోదయ్యాయి. ఆ వివరాలను టాస్క్‌ఫోర్స్ అధికారులు సేకరించారు. సుమారు 42 మంది వరకు భూకబ్జాలకు పాల్పడినట్లు గుర్తించారు. వీరికి ఎవరు సహకరించారనే కోణంలో విచారణ చేస్తున్నారు. అనుమానితులను తమ కార్యాలయానికి రావాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో కొంతమంది రాజకీయ నాయకులు రంగ ప్రవేశం చేశారు. తమ వారిని పిలవద్దని చెబుతున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారణలో పలు ఆసక్తి అంశాలు వెలుగులోకి వచ్చాయి. నగరంలో కొంతమంది నకిలీ వీలునామా, పాత తేదీల్లో ఉన్న బాండ్ పత్రాలను విక్రయిస్తున్నారు. ఒక్కో దానికి రూ.10 వేల నుంచి రూ. 50వేల వరకు తీసుకుంటున్నారు. దీంతో భూకబ్జాదారులు వీటిని కొనుగోలు చేసి కొందరు ఉద్యోగుల సహకారంతో నకిలీ పత్రాలు తయారు చేస్తున్నారు. మార్కెట్‌లో భూములు అమ్ముతున్నారు. అసలు యజమానికి భూమి గురించి తెలిసే సరికి ఇద్దరు ముగ్గురు చేతులు మారుతున్నాయి. భూవివాదాలపై కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నారు. ఎస్‌వోపీని అనుసరిస్తూ ఇరువర్గాల వద్ద ఉన్న భూమికి సంబంధించిన పత్రాలు, సర్వేనెంబర్లు, ప్రస్తుతం కబ్జాలో ఎవరు ఉన్నారు ఎంత కాలం నుంచి వీరు ఉంటున్నారు. అనే విషయాలపై సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. భూమికి సంబంధించిన పత్రాలపై ఏదైన అనుమానం వస్తే వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతున్నారు. సమగ్ర విచారణ చేసి అసలు యజమానికి న్యాయం చేస్తున్నారు. ఇటీవల హనుమకొండ ఠాణా పరిధిలోని కాకతీయకాలనీలో భూవివాదంలో జోక్యం చేసుకొని ఎదుటి వ్యక్తి భూమిని విక్రయించాలని ఒత్తిడి తెచ్చిన ప్రజాప్రతినిధిపై పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు తరలించారు. మడికొండలో సైతం భూవివాదాల్లో జోక్యం చేసుకుంటున్న ప్రజాప్రతినిధితో పాటు కొంతమంది భూఆక్రమణదారులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వరంగల్ కమిషరనేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కేయూ ఠాణా పరిధిలో నకిలీ పత్రాలు సృష్టించి భూ క్రయవిక్రయాలు జరిపిన ముఠా సభ్యులను పట్టుకున్నారు. వారి నుంచి నకిలీ పత్రాలు, కంప్యూటర్, ప్రింటర్ తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# రైతు వేదికలతో ఎరువులు చేరువ




ఖమ్మం :అన్నదాతలకు ఎరువులను చేరువ చేసేందుకు రైతు వేదికలను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వానాకాలం సీజన్ నుంచే జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్)ల ఆధ్వర్యంలో రైతు వేదికల్లో ఎరువులు విక్రయించేందుకు సన్నాహాలు చేస్తోంది. రైతు వేదికల వారీగా ఎరువుల అవసరాల వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైంది. పంటలకు కావాల్సిన ఎరువుల్లో 50శాతం వరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, డీసీఎంఎస్‌ల ద్వారా ప్రభుత్వమే నిర్ణీత ధరలకు సరఫరా చేస్తుంది. మిగిలిన 50 శాతం ప్రైవేటు డీలర్లకు కేటాయిస్తుంది. కర్షకులకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఏర్పాటుచేసి అక్కడ రైతు వేదికలు నిర్మించింది. వాటిలో ఏఈవోలను నియమించింది. వేదికల్లో వారంలో ఆరు రోజులు వ్యవసాయానికి సంబంధించిన సదస్సులు నిర్వహిస్తోంది. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో రైతులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోంది. ఇక నుంచి జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థ(డీసీఎంఎస్) ఎరువులను కొని రైతు వేదికలకు పంపిస్తుంది. ఏఈవో ఆధ్వర్యంలో వాటిని రైతులకు విక్రయిస్తారు. ఎరువుల నిల్వ, భద్రతకు సంబంధించిన విషయాలను డీసీఎంఎస్ పర్యవేక్షిస్తుంది. దీనివల్ల రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడే అవకాశం ఉండదు. డీసీఎంఎస్ ద్వారా ఎరువులు విక్రయించాలనే ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన ఎరువులు సరఫరా చేస్తాం.

# వంతెన లేక గిరిజనుల వెతలు



ములుగు జిల్లా :రహదారుల నిర్మాణానికి రూ.కోట్ల నిధులు వెచ్చిస్తోంది. అయితే ఏజెన్సీ ప్రాంతాల్లో వాగులు ఉన్న చోట వారధుల నిర్మాణం చేపట్టకపోవడంతో గిరిజనం కష్టాలు పడాల్సి వస్తోంది. వెంకటాపురం మండలంలోని మల్లాపురం, కర్రివానిగుంపు గిరిజనులు వర్షాకాలంలో కంకలవాగు వల్ల రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. తారుదారి నిర్మించినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఓ మోస్తరు వర్షానికే వాగు ఉప్పొంగి రోజుల తరబడి బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. కంకలవాగుపై వంతెన నిర్మాణానికి పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదించారు. తొలుత ఇక్కడ రూ.25 లక్షలతో శ్లాబ్ కల్వర్టు నిర్మించేందుకు నిధులు కేటాయించినా ఆ పనులను రద్దు చేశారు. వరద ప్రభావిత ప్రాంత ప్రత్యేక కోటా కింద రూ.4.11 కోట్ల నిధులతో హైలెవల్ వంతెన కట్టేందుకు నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ఇటీవలే టెండరు ప్రక్రియ సైతం పూర్తైనట్లు తెలుస్తోంది. వారధి నిర్మించేందుకు ఇదే అనువైన సమయం. అధికారులు త్వరితగతిన పనులు చేపడితే వచ్చే వానాకాలంలోనైనా గిరిజనులకు మోక్షం కలిగే అవకాశం ఉంటుంది. వంతెన నిర్మాణానికి సంబంధించి ఇటీవల టెండరు ప్రక్రియ పూర్తైనట్లు ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందింది. వరంగల్‌కు చెందిన ఓ గుత్తేదారు ఈ పనులు దక్కించుకున్నట్లు తెలిసింది. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి వర్షాకాలంలో రాకపోకలు కొనసాగేలా చర్యలు తీసుకుంటాం. మల్లాపురం, కర్రివానిగుంపు గిరిజన గ్రామాలకు మండల కేంద్రానికి చేరువ చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. 2017–18 ఆర్థిక సంవత్సరంలో పీఎంజీఎస్‌వైలో భాగంగా రహదారి ఆధునికీకరణ, కల్వర్టు నిర్మాణానికి రూ.3.62 లక్షలు మంజూరు చేసింది. దాదాపు 5.3 కి.మీ మేరకు అధికారులు మట్టిరోడ్డును తారుదారిగా మార్చారు. గ్రామాల్లో సిమెంట్ రహదారులను నిర్మించారు. పలు ప్రాంతాల్లో కల్వర్టులను కట్టారు. కానీ ఈ మార్గంలోని కంకలవాగుపై వారధి నిర్మాణం చేపట్టకపోవడంతో వానాకాలంలో అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. గతేడాది జులై, ఆగస్టులో కురిసిన వర్షాలకు దాదాపు నెల రోజులకుపైగా ఈ మార్గంలో రాకపోకలు నిలిచాయి. అత్యవసర సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడపాల్సి వస్తోంది.

# రాష్ట్రంలో పెద్ద పులులకు రక్షణ కరువు



మంచిర్యాల,: రాష్ట్రంలో పెద్ద పులులకు రక్షణ కరువైంది. వేటగాళ్లు అడవుల్లో కరెంట్ షాక్, ఉచ్చులు పెట్టి పులులను చంపుతున్నారు. వాటి గోర్లు, చర్మం ఒలిచి గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకుంటున్నారు. పంపకాల్లో తేడాలు రావడంతోనో, గ్యాంగ్ ల మధ్య విభేదాలతోనో విషయం బయటకు వస్తే తప్ప.. ఫారెస్ట్ ఆఫీసర్లు వాళ్లను పట్టుకోలేకపోతున్నారు. అడవుల్లో సీసీ కెమెరాలు పెట్టి, టైగర్ ట్రాకింగ్ ఫోర్స్‌ను నియమించి పులులను రక్షిస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ.. అవన్నీ ఉత్తమాటలే అవుతున్నాయి. మహారాష్ట్ర నుంచి వస్తున్న పులులు.. వచ్చినవి వచ్చినట్టే మాయమవుతున్నాయి. ఏండ్లు గడుస్తున్నా మిస్సింగ్ టైగర్స్ జాడను అధికారులు గుర్తించలేకపోతున్నారు. పులులు వచ్చిన కొత్తలో హడావుడి చేయడం, ఆ తర్వాత అవి తిరిగి మహారాష్ట్రకు వెళ్లిపోయాయని చెప్పడం ఫారెస్ట్ ఆఫీసర్లకు అలవాటుగా మారింది. కానీ మిస్ అయిన పులులు నిజంగా మహారాష్ట్రకు వెళ్లాయా అసలు వాటికేమైంది అనేది తెలుసుకోవడం లేదు. ఒక్క మంచిర్యాల జిల్లాలోనే 2016 నుంచి 2019 వరకు మూడేండ్లలో మూడు పులులను వేటగాళ్లు బలిగొన్నారు. వీటిలో ఒక పులిని చంపి పాతిపెట్టి నాలుగేండ్లయినా అటవీ అధికారులు పసిగట్టలేకపోయారు. ఈ మూడు ఇప్పటి వరకు బయటపడినవి మాత్రమే. ఇంకా బయటపడనివి ఎన్ని ఉన్నాయోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద పులులకు ప్రధానంగా వేటగాళ్లతోనే ముప్పు పొంచి ఉంది. ఫారెస్ట్ ఆఫీసర్లు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా వన్యప్రాణుల వేట యథేచ్ఛగా సాగుతోంది. అడవి పందులు, జింకలు, దుప్పులు, కొండగొర్రెలు లాంటి జంతువులను వేటాడడం కోసం అడవుల్లో కరెంట్ షాక్, ఉచ్చులు ఏర్పాటు చేస్తున్నారు. అడవుల్లో టైగర్ హంటింగ్ గ్యాంగ్‌లు సైతం పులులను వేటాడుతున్నాయనే అనుమానాలున్నాయి. పులి చర్మం, గోళ్లకు రూ.లక్షల్లో రేటు పలుకుతుండడంతో కొన్ని గ్యాంగ్ లు ఇదే పనిలో ఉన్నట్టు తెలుస్తోంది. మన రాష్ట్రంలో కవ్వాల్, అమ్రాబాద్ రెండు టైగర్ జోన్లు ఉన్నాయి. అమ్రాబాద్ లో 16, కవ్వాల్ లో 14 పులులు ఉన్నట్టు ఫారెస్ట్ ఆఫీసర్లు చెబుతున్నారు. కవ్వాల్ కు పక్కనున్న మహారాష్ట్రలోని తిప్పేశ్వర్, తాడోబా టైగర్ జోన్ల నుంచి ఆహారం, ఆవాసాలు వెతుక్కుంటూ పులులు వలస వస్తున్నాయి. ఇవి కోర్ ఏరియాలో కాకుండా బఫర్ జోన్ లోని చెన్నూర్, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ ఫారెస్ట్ డివిజన్ల పరిధిలో స్థావరాలు ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఒక్కో పులి వేట కోసం రోజుకు సుమారు 30 కిలోమీటర్లు సంచరిస్తుంది. రోజుకు రెండుసార్లు నీళ్లు తాగుతుంది. ఈ క్రమంలో రైతులు పంటల రక్షణ కోసం ఏర్పాటు చేసే కరెంట్ తీగలు తగిలి కూడా కొన్ని చనిపోతున్నాయి. ఫారెస్ట్ ఆఫీసర్లకు తెలిస్తే కేసులపాలు కావాల్సి వస్తుందనే భయంతో గుట్టుగా పాతిపెడుతున్నారనే వాదనలు ఉన్నాయి. మంచిర్యాల జిల్లాలో ఇంతకుముందు రెండు పులులను వేటగాళ్లు చంపారు. 2019 జనవరిలో జైపూర్ మండలం శివ్వారం మొసళ్ల అభయారణ్యం ప్రాంతంలో ఒక మగ పులి కరెంట్ షాక్ తో చనిపోయింది. బెంగాల్ రాయల్ టైగర్ జాతికి చెందిన ఈ పులి.. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ టైగర్ రిజర్వ్ నుంచి ఆదిలాబాద్, కవ్వాల్ మీదుగా మంచిర్యాల జిల్లాలోకి ప్రవేశించింది. చంద్రాపూర్ కు చెందిన "ఆపరేషన్ టైగర్ హంటింగ్ ఎండ్" అనే ఎన్ జీవో ముసుగులో కొంతమంది పులిచర్మం, గోళ్ల దందా చేశారు. వాటాల్లో తేడాలు రావడంతో శివ్వారం దగ్గర పులిని చంపిన విషయం బయటపెట్టారు. అంతకు ముందు 2016లో కోటపల్లి మండలం పిన్నారం అడవుల్లో మరో పులి వేటగాళ్ల ఉచ్చులో చిక్కి ప్రాణాలు విడిచింది. ఇక 2021 అక్టోబర్ లో ములుగు జిల్లా అడవుల్లో ఇంకో పెద్దపులి వేటగాళ్ల ఉచ్చులో చిక్కి ప్రాణాలు కోల్పోయింది. గత 40 ఏండ్లలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు పది పులులు ఉచ్చుల్లో చిక్కడంతో పాటు అనుమానాస్పదంగా చనిపోయినట్టు సమాచారం. మహారాష్ట్ర నుంచి వస్తున్న పులులు.. వచ్చినవి వచ్చినట్టే మాయమవుతున్నాయి. ఏండ్లు గడుస్తున్నా మిస్సింగ్ టైగర్స్ జాడను అధికారులు గుర్తించలేకపోతున్నారు. పులులు వచ్చిన కొత్తలో హడావుడి చేయడం, ఆ తర్వాత అవి తిరిగి మహారాష్ట్రకు వెళ్లిపోయాయని చెప్పడం ఫారెస్ట్ ఆఫీసర్లకు అలవాటుగా మారింది. కానీ మిస్ అయిన పులులు నిజంగా మహారాష్ట్రకు వెళ్లాయా అసలు వాటికేమైంది అనేది తెలుసుకోవడం లేదు. ఒక్క మంచిర్యాల జిల్లాలోనే 2016 నుంచి 2019 వరకు మూడేండ్లలో మూడు పులులను వేటగాళ్లు బలిగొన్నారు. వీటిలో ఒక పులిని చంపి పాతిపెట్టి నాలుగేండ్లయినా అటవీ అధికారులు పసిగట్టలేకపోయారు. ఈ మూడు ఇప్పటి వరకు బయటపడినవి మాత్రమే. ఇంకా బయటపడనివి ఎన్ని ఉన్నాయోనన్న అనుమానాలు

## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి

శ్రీకాకుళం అర్బన్: వాహనదారులు రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యాన 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల పో స్టర్లను కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత పక్షోత్సవాలు–2023లో భాగంగా రహదారి భద్రతా వారోత్సవాలు ఈనెల 18నుంచి 24వ తేదీ వరకు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తు న్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీటు బెల్టు, హెల్మెట్ ధరించడం ప్రతిఒక్కరి విధి కావాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. మద్యం తాగి వాహనం నడపడం, మైనర్లు వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. 18ఏళ్లు దాటిన వారంతా చట్టపరంగా మో టార్ వెహికల్ లైసెన్సులను తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ వ్యక్తిగత అను భవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. వాహ నాలు కండీషన్లో ఉండకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, అవగాహన లోపంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ సంభవిస్తున్నాయని చెప్పారు. చాలాచోట్ల బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సేఫ్టీ స్పాట్స్‌గా మార్చి నట్లు తెలిపారు.

# కన్నీళ్లు పెట్టిస్తున్న కరెంట్...?

కామారెడ్డి,:కరెంట్ కష్టాలు కామారెడ్డి జిల్లాలోని రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. లో ఓల్టేజీ, ఓవర్?లోడ్ వల్ల వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయి. రిపేర్ల కోసం రైతులు వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఓవైపు యాసంగిలో సాగు చేస్తున్న పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా అగచాట్లు పడుతుంటే.. తరచూ కాలిపోతున్న మోటార్లు పెద్ద సమస్యగా మారుతున్నాయి. జిల్లాలో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో వ్యవసాయం పూర్తిగా బోర్ల కిందే సాగుతోంది. యాసంగి సీజన్?లో జిల్లా వ్యాప్తంగా రైతులు 4.50 లక్షల ఎకరాల్లో వివిధ పంట లు సాగు చేస్తున్నారు. 2.60 లక్షల ఎకరాల్లో వరి వేశారు. ఇం దులో లక్షా95వేల ఎకరాల వరి పంట బోర్ల కిందే సాగవుతోంది. మరో లక్ష ఎకరాల్లో మక్క, ఇతర పంటలు వేశారు. జిల్లాలో అధికారికంగా లక్షా5వేల అగ్రికల్చర్ కరెంట్?కనెక్షన్లు ఉండగా.. మరో 20 వేల వరకు అనధికారిక కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం ఎండలు ముదురుతుండడంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు తరచూ తడులు పెట్టాల్సి వస్తోంది. విద్యుత్?వినియోగం పెరుగుతోంది. జిల్లాలో రోజుకు 7.7 మిలియన్ యూనిట్ల కరెంట్?వినియోగిస్తున్నారు. అయితే గత 3 రోజులుగా మామూలు రోజుల్లో కంటే15 శాతం వాడకం పెరిగింది. దీంతో సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఓవర్‌లోడు, లోవోల్టేజీ సమస్యలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయి. మోటార్లు కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి



వ్యవసాయ మోటార్ కాలిపోతే రిపేర్ కోసం రూ.8వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. బోరు లోపలి నుంచి మోటారును పైకి తీయడానికి, రిపేరైన తర్వాత మళ్లీ దింపేందుకు రూ.2,500నుంచి రూ.3వేలు, మోటార్?వైరింగ్?కు రూ.5వేలు ఖర్చు అవుతున్నాయని చెబుతున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటికే కొందరు రైతుల మోటార్లు రెండు సార్లు కాలిపోయాయని, రిపేర్ల భారం పెరిగిపోతోందని వాపోతున్నారు. కామారెడ్డి, భిక్కనూరు, రాజంపేట, లింగంపేట, ఎల్లారెడ్డి, గాంధారి, సదాశివనగర్, మాచారెడ్డి, బీబీపేట, దోమకొండ మండలాల్లో ఎక్కువగా ఎకరాల భూమిని కౌలుకు తీసు కొని వరి పంట వేసిన. వారం, 10 రోజులుగా లోవోల్టేజీ కరెంట్ సమస్య ఉంది. సరఫరాలో హెచ్చు తగ్గులు ఉంటున్నయ్. ఒకసారి మోటార్ కాలిపోయింది. రిపేరుకు రూ.6 వేలకు పైగా ఖర్చయింది.

# అధ్వానంగా ప్రకృతి వనాల పరిస్థితి

ఆదిలాబాద్, : జిల్లా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో పల్లెలు, పట్టణాల్లో ప్రభుత్వం ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. కానీ క్షేత్రస్థాయిలో పల్లె,పట్టణ ప్రకృతి వనాల పరిస్థితి అధ్వానంగా కనిపిస్తోంది. సరైన నిర్వహణ, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రకృతి వనాలు ఏడారిని తలపిస్తున్నాయి. మొక్కలు దెబ్బతినకుండా కంచెలు, బోర్డులు ఏర్పాటు చేశారే తప్ప ఆ మొక్కలను బతికించాలంటే నీళ్లు మాత్రం పోయడం లేదు. కనీసం ఎండిపోయిన మొక్కల స్థానాల్లో వేరే మొక్కలు నాటడం లేదు. దీనికి తోడు అధికారులు ఈ వనాల వైపు చూడడమే లేదు. జిల్లాలో 468 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 912 పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. చాలా గ్రామల్లో ప్రకృతి వనాలకు స్థలం లేకపోవడంతో అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఉపాధి హామీ నిధుల కింద ఒక్కో పల్లె ప్రకృతి వనానికి రూ.6లక్షల నిధులు మంజూరు చేశారు. లక్షలు పెట్టి ఏర్పాటు చేసినప్పటికీ నిర్వహణ గాలికొదిలేయడంతో నిధులు వృథా అయ్యాయి. కొన్నిచోట్ల పల్లె ప్రకృతి వనాలకు చుట్టు కంచె ఏర్పాటు చేయక పోవడంతో పశువులు, గొర్లు, మేకల సంచారం పెరిగి పోతోంది. వేసవి సమీపించడంతో కొన్ని గ్రామల్లో వారాల తరబడి మొక్కలకు నీరందడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామ పంచాయతీ పరిధిలో నర్సరీని ఏర్పాటు చేసుకుని అందులో పెంచిన మొక్కలనే పల్లె ప్రకృతి వనాల్లో నాటాల్సి ఉంటుంది. అయితే పల్లె వనాలు ఏర్పాటు చేసినప్పటికీ చాలా చోట్ల అసలు గ్రామ ప్రజలు మాత్రం వాటివైపు చూసిన దాఖలాలు కనిపించడం లేదు. పల్లె ప్రకృతి వనాలను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని గ్రామ పంచాయతీ కి ట్రాక్టర్, నీటి ట్యాంకర్ అందించినా నిరుపయోగంగానే కనిపిస్తున్నాయి. రోజుల తరబడి నీటిని సరఫరా



చేయక పోవడంతో ఉన్న కాస్త మొక్కలు ఎండిపోతున్నాయి. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 33 పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. దాదాపు ప్రతి ప్రకృతి వనానికి రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు ఖర్చు చేశారు. దాదాపు 25 వేల మొక్కలను నాటారు. అయితే ఏడాది నుంచి పట్టణ ప్రకృతి వనాలపై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సగం వనాల్లో 70 శాతం మొక్కలు ఎండిపోయాయి. కేవలం కర్రలు మాత్రమే దర్శనమిస్తున్నాయి.

అసలే వేసవి కాలంలో వాటి నిర్వహణ కోసం నిత్యం నీరు పోయాల్సి ఉన్నప్పటికీ అధికారులు మాత్రం ఆ వైపు చర్యలు తీసుకోవడం లేదు. పట్టణంలో అన్ని వార్డు ల్లో ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ స్థలాల కొరత వల్ల కొన్ని గవర్నమెంట్ ఆఫీసుల్లో ఈ ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. పల్లె ప్రకృతి వనాల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని వారానికి మూడుసార్లు నీళ్లు అందించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశాం. ఇప్పటికే అన్ని గ్రామాలకు ట్యాం కర్లను అందుబాటులో ఉంచాం. వీటి ద్వారా సర్పంచ్ లు ప్రకృతి వనాలకు నీటి సరఫరా చేయాలి.

## రేడియాలజీ హబ్‌ను

# వెంటాడుతున్న టెక్నీషియన్ల కొరత



భద్రాద్రికొత్తగూడెం, : జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ను మెడికల్ కాలేజీకి అనుబంధంగా 330 పడకల హాస్పిటల్ గా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేయడంతో జిల్లావాసులు ఆనందపడ్డారు. మెడికల్ కాలేజీ ఓపెనింగ్ టైమ్ లో మంత్రులు హరీశ్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ తో పాటు ఎమ్మెల్సీలు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. అధునాతన మిషనరీతో నాణ్యమైన వైద్య సేవలు జిల్లావాసులకు అందుతాయని, కార్పొరేట్ స్థాయి సేవలు సర్కార్ హాస్పిటల్ లోనే అందుతాయని పేర్కొన్నారు. టెస్టుల కోసం ఇక ప్రైవేట్ కు పోవాల్సిన అవసరం లేదన్నారు. రూ. కోట్లు వెచ్చించి కొత్తగూడెంలో తెలంగాణ రేడియాలజీ హబ్ ఏర్పాటు చేశారు. టెక్నీషియన్లను ఇవ్వకపోవడంతో రోగులు ప్రైవేట్ బాట పట్టే ప రిస్థితి. ఈ హబ్ నామ్ కే వాస్తేగా మారడంతో పేదలకు వైద్యం అందని పరిస్థితి ఉంది. కార్పొరేట్ స్థాయిలో టెస్ట్ లు, వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం తెలంగాణ రేడియాలజీ హబ్ ను కొత్తగూడెంలో ఈ నెల 8న ప్రారంభించింది. ఈ హబ్ లో మహిళల్లో క్యాన్సర్ ను గుర్తించేందుకు మామోగ్రామ్ మెషీన్ ఏర్పాటు చేశారు. సిటి స్కాన్ , అధునాతమైన ఎక్స్ రే ల్యాబ్ ను అందుబాటులోకి తెచ్చారు. అన్నిరకాల మెషీన్లు ఉన్నా వాటిని అపరేట్ చేసేందుకు అవసరమైన రేడియాలజిస్ట్ లు లేకపోవడంతో రోగులు ప్రైవేటు ల్యాబ్ లకు వెళ్తున్నారు. కొత్తగూడెం పట్టణం రామవరంలోని మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో పని చేస్తున్న రేడియాలజిస్ట్ కొత్తగూడెం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పక్కనే ఉన్న రేడియాలజీ హబ్ లో పని చేయాల్సి ఉంది. ఇక్కడ పని చేసే రేడియాలజిస్ట్ వైద్యవిధాన పరిషత్ కు చెందిన వారు కావడం గమనార్హం. అక్కడి నుంచి ఇక్కడికి రానుపోను 8 కిలోమీటర్లు ఉంటుంది. పట్టణంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ అడ్వకేట్ తో పాటు మరో యువకుడు గాయాలపాలయ్యాడు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు తీసుకువస్తే సిటి స్కాన్ చేయాలని డాక్టర్లు చెప్పా రు. టెక్నీషియన్ అందుబాటులో లేరని చెప్పడంతో ప్రైవేట్ కు వెళ్లాల్సి వచ్చిందని బాధితుడి కుటుంబసభ్యులు వాపోయారు. మరోవైపు జిల్లావ్యాప్తంగా గవర్నమెంట్ హాస్పిటల్స్ లో ఎక్కడా ఎంఆర్ ఐ లేదు. ఎంఆర్ఐ కావాలంటే ఖమ్మం, వరంగల్ , హైదరాబాద్ వెళ్లాల్సిందే. లేదంటే రూ. వేలల్లో డబ్బులు ఖర్చు పెట్టుకొని ప్రైవేట్ కు వెళ్లాల్సిందే. జిల్లాలో యాక్సిడెంట్ కేసులు పెరగడంతో ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజలు ఎప్పటి నుంచో కోరుతున్నారు. ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రులు హామీ ఇచ్చినా అమలు కాలేదు. ఇక తెలంగాణ రేడియాలజీ హబ్ లో 2డీఈకో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినా, మెషిన్లు రాక ఖాళీ రూమ్ వెక్కిరిస్తోంది. ఇదిలాఉంటే కొత్తగూడెం రేడియాలజి హబ్ పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఉదయం 9 గంటలకు రావాల్సిన సిబ్బంది ఆలస్యంగా వస్తున్నారని రోగులు వాపోతున్నారు.

## కిడ్నీల్లో రాళ్లు ఎందుకు ఎక్కువగా వస్తాయి

# ఈ సమస్య నుంచి ఎలా బయటపడాలి



అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. ఓవైపు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, మరోవైపు వాతావరణంలో మితిమీరిన తేమ కిడ్నీలకు చేటు చేస్తాయి. ఆరోగ్యవంతులైనా సరే ఎండాకాలం సూర్యుడి నుంచి తమను తాము కాపాడుకోవాలి. అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. ఓవైపు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, మరోవైపు వాతావరణంలో మితిమీరిన తేమ కిడ్నీలకు చేటు చేస్తాయి. ఆరోగ్యవంతులైనా సరే ఎండాకాలం సూర్యుడి నుంచి తమను తాము కాపాడుకోవాలి. శరీరంలోని నీరు చెమట రూపంలో అధికంగా బయటికి పోతుంది కాబట్టి, డీహైడ్రేషన్ ముప్పు పొంచి ఉంటుంది. దీంతో కిడ్నీ సమస్యలూ తలెత్తుతాయి. ఇప్పటికే మూత్రపిండ వ్యాధులు ఉన్నవాళ్లు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండకాలం చెమట కారణంగా శరీరం ఎక్కువ మొత్తంలో నీళ్లను కోల్పోతుంది. అలా డీహైడ్రేషన్‌కు ఆస్కారం ఎక్కువ. కిడ్నీలో రాళ్లకు డీహైడ్రేషన్ కూడా ఓ కారణం. ఎండకాలంలో మాంసాహారం లాంటి ప్రొటీన్లు ఎక్కువ ఉండే ఆహారం తీసుకునేవాళ్లలో కూడా కిడ్నీల్లో రాళ్లకు అవకాశం ఉంటుంది. కాబట్టి, మాంసాహారులు తగిన మోతాదులో నీళ్లు తాగాలి. ఇక ఫాస్ట్‌ఫుడ్స్‌లో ఉప్పు, ప్రొటీన్లు, చక్కెరలు ఎక్కువ. ఇవి రాళ్ల ముప్పు పెంచుతాయి. అందువల్ల కిడ్నీల ఆరోగ్యానికి హామీ ఇచ్చే ఆహార పదార్థాల మీదే దృష్టిపెట్టాలి. పెద్దలు రోజుకు 2.5 నుంచి 3 లీటర్ల నీళ్లు తాగాలి. బయటికి వెళ్తున్నప్పుడు నీళ్ల బాటిల్ వెంట తీసుకువెళ్లాలి. మూత్రాన్ని ఉగ్గబట్టుకోకూడదు. దీనివల్ల మూత్రం సాంద్రత ఎక్కువై రాళ్లు వృద్ధి చెందుతాయి. చెమట ఎక్కువగా పట్టడం వల్ల బీపీ కూడా పడిపోతుంది. కాబట్టి డాక్టరును సంప్రదించి రక్తపోటు పెంచే మందులు వెంట ఉంచుకుంటే మంచిది. వివిధ రుగ్మతలతో డైయూరిటిక్ ఔషధాలు తీసుకునే వారిలో మూత్ర విసర్జన సహజంగానే ఎక్కువగా ఉంటుంది. ఇలాంటివారు డాక్టర్‌ను సంప్రదించి తగిన మోతాదులోనే ఆ ఔషధాన్ని సిఫారసు చేయమని అడగాలి.

## తగ్గుతున్న

# భూగర్భ జలాలు..

నిర్మల్,:జిల్లాలో యాసంగి పంటలకు నీటి కష్టం ఎదురవుతోంది. కాలువలతో అందే సాగు నీరు లేకపోవడంతో వ్యవసాయంలో బోర్ల మీదే రైతులు ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో రోజు రోజుకూ పొలాల్లో బోర్ల వాడకం పెరిగి, గ్రౌండ్ వాటర్ లెవెల్స్ తగ్గుతున్నాయి. ఇప్పటికే జిల్లాలోని ఆయా గ్రామాల్లో భూ గర్భ జలాలు పడిపోతున్నట్టు అధికా రులు గుర్తించారు. ఎండాకాలం రావడంతో పాటు విపరీతమైన కరెంట్ కోతలు యాసంగి పంటల మీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇప్పటికే పొలాల్లోన్ని బోరుబావులు ఎండిపోయే దశకు చేరుకోగా పంటలకు సరిగ్గా నీరు అందడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 69 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. ఈ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లతో బోరు బావుల ద్వారా రైతులు తమ పంటలకు సాగునీరందిస్తు న్నారు. ముఖ్యంగా ఇక్కడి యాసంగి పంటలకు బోరుబావుల నీరే దిక్కు. వీటి ఆధారంగానే పసుపు, మక్కజొన్న కూరగాయల తో పాటు, ఆరుతడి పంటలు ఎక్కువ ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో సగటు నీటిమట్టం 12 మీటర్ల లోతుగా ఉందని భూగర్భ జలవనరుల శాఖ అధికారులు పేర్కొంటున్నారు.గత అక్టోబర్ నుంచి ఇప్పటివరకు జిల్లాలో పెద్దగా వర్షపాతం నమోదు కాకపోవడమే భూగర్భ జలాల మట్టం పడిపోవడానికి కారణమని అధికారులు చెబుతున్నారు. మార్చిలోనే పరిస్థితి ఇలా ఉంటే రాబోయే ఏప్రిల్, మే



నెలలో భూగర్భ జలాల మట్టం మరింత గణనీయంగా తగ్గిపోయే అవకాశాలు ఉంటాయని పేర్కొంటున్నారు. సగటున 12 నుంచి 16 మీటర్ల వరకు కొన్ని చోట్ల భూగర్భ జలాల మట్టం పడిపోయిందని అధికారులు వివరిస్తున్నారు. లోకేశ్వరం మండలం మన్మద్, తానూర్ మండలం ఓసి గ్రామాలలో గ్రౌండ్ వాటర్ లెవల్ 12 మీటర్ల లోతులో ఉంది. భైం సా మండలం కామోల్, కడెం మండలం చిన్న బెళ్ళాల్ తదితర గ్రామాలలో ఇప్పటికే 16 మీటర్ల లోతులో నీటిమట్టాలు ఉన్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా కుబీర్ మండలంలో భూగర్భ జలా ల పట్టాలు వేగంగా తగ్గుతున్నాయి. ఇక్కడి బోరు బావుల కింద సాగుచేసుకుంటున్నరైతాంగం ఆందోళనకు గురవుతోంది. ప్రస్తుత యాసంగిలో శనగ పంటతో పాటు మక్కజొన్న, జొన్న, నువ్వు, పొద్దు తిరుగుడు పంటలను రైతులు బోరు బావుల నీరు ఆధారంతో సాగు చేస్తున్నారు. కుబీర్ తో పాటు దార్ కుబీర్, పార్డి (కే), సోనారి, గోడాపూర్ తదితర

## పాఠశాలలు లేని ఆవాసాలకు వెళ్లే

# విద్యార్థులకు రవాణా చార్జీలు అందజేత

మంచిర్యాల : ప్రభు త్వ బడులు లేని పల్లె లు, చిన్నచిన్న ఆవాసాల్లో ఉంటూ పొరుగురిలోని ప్రభుత్వ బడిలో చదువుకునేందుకు వెళ్తున్న విద్యార్థులకు ర వాణా ఖర్చులను రాష్ట్ర సర్కారు అం దజేస్తున్నది. వచ్చే విద్యా సంవత్సరానికి రాష్ట్రంలో 30,395 మంది విద్యార్థులు సాయం అందుకోనుండగా.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 3,736 విద్యార్థులు అర్హులుగా ఉన్నారు. వీరందరికీ స్కూల్‌కు వెళ్లి వచ్చేందుకు రవాణా చార్జీల కింద ప్రతినెలా రూ.600 చొప్పున అందజేయనున్నా రు. ఈ మేరకు వచ్చే విద్యాసంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.18.23 కోట్లు మంజూరు చేసింది. ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లాకు రూ.2.24 కోట్లు రానున్నాయి. విద్యా హక్కుచట్టం-2009 ప్రకారం.. బడులు లేని ఆవాసాలు, ఊళ్లల్లోని విద్యార్థులకు రవా ణా భత్యాన్ని విడుదల చేయాల్సి ఉం ది. ఆటోలు, వ్యాన్లలో రాకపోకలు సా గించే వారికి మేలు చూకూరనుంది. 1-5వ తరగతి వరకు ఒకటి, 8వ తరగతి వరకు మూడు, 9,10 తరగతులకు ఐదు కిలోమీటర్ల దూరంలోని స్కూళ్లలో చదువుకుంటే రవాణా భ త్యం అందజేస్తారు. గతేడాది విద్యార్థుల హాజరు శాతం 80 ఉండాలనేది కూడా మరో నిబంధన. ఆటోలు, వ్యా న్లలో స్కూల్‌కు వెళ్తున్న నిరుపేద వి ద్యార్థులకు మేలు చేకూరనుంది. నా పేరు రాహిత్య. మాది సారంగాపూర్ మండలంలోని జౌళి గ్రామం. స్వర్ణ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నా. మా ఇంటి నుంచి పాఠశాలకు రెండు కిలోమీటర్లు ఉంటుంది. నిత్యం నడుచుకుంట పాఠశాలకు వెళ్తున్నా. ఇబ్బంది అవుతుంది. ఇప్పుడు ప్రభుత్వం అందించే రవాణా భత్యం ఇస్తుంది. ఇక ప్రతి రోజూ ఆటోలో స్కూల్‌కు వెళ్తా. నా పేరు సాహిత్య. మాది సారంగపూర్ మండలంలోని ధని గ్రామం. చించోలి-బీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నా. మా ఇంటి నుంచి పాఠశాలకు



నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇంట్లో వాళ్లని డబ్బులు అడుక్కొని ప్రతిరోజూ ఆటోల్లో బడికి వెళ్తున్నా. పేద కుటుంబం కావడంతో డబ్బులకు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ఇక ఇప్పుడు ఇంట్లో వాళ్లని బాధపెట్టాల్సిన అవసరముండదు. ప్రభుత్వం చెల్లించే రవాణా భత్యంతో ఎంచక్కా ఆటోల్లో స్కూల్‌కి పోయి వస్తా. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు నిత్యం కృషి చేస్తోంది. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువు మధ్యలో ఆపేయకుండా సర్కారు తీసుకుంటున్న చర్యలు భేష్. రవాణా భత్యంతో పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది. పేద విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు దూరం కానున్నాయి. నిర్మల్ జిల్లాలో 127 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 1193 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి రూ 71.58 లక్షలు రవాణా భత్యం కోసం ఖర్చు చేయనున్నది. లింగాపూర్‌లోని స్వర్ణ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న. నిత్యం ప్రైవేట్ వాహనాల్లో ఐదు కిలోమీటర్లు ప్రయాణిస్తా. రవాణా ఖర్చులకు మస్తు ఇబ్బందవుతుంది. మేము తిప్పలు పడవద్దనే ప్రభుత్వం రవాణా భత్యం చెల్లిస్తుంది. ప్రతి నెలా రూ. 600 ఇస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది.

# ఇకపై 24 గంటలు గ్రంథాలయ సౌకర్యం



ఆదిలాబాద్ :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వెలువడిన ప్రకటనల ఆధారంగా ఉచిత శిక్షణ అందిస్తున్నారు. నిష్ణాతులైన అధ్యాపకులతో పక్కా ప్రణాళికతో శిక్షణ అందించడంతో శిక్షణ తీసుకున్న అభ్యర్థులు ఉన్నతంగా ఎదుగుతున్నారు. గతంలో గ్రంథాలయ సౌకర్యం సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఉండేది. ప్రస్తుతం 24 గంటలు అందుబాటులో ఉంచుతారు. అభ్యర్థులు మరింత ముందుకు సాగే అవకాశం ఉంది. స్టడీ సర్కిల్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 225 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. 500 మంది కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు మొత్తం 39 బ్యాచులకు శిక్షణ తరగతులు అందించారు. 2,400 మంది అభ్యర్థులకు శిక్షణ తరగతులను విజయవంతంగా అందించారు. ఆరు నెలలుగా గ్రంథాలయానికి వస్తున్నాను. అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు లభిస్తున్నాయి. ప్ర బీసీ స్టడీ సర్కిల్‌లో 24 గంటల పాటు లైబ్రరీ, స్టడీహాలు సౌకర్యం కల్పిస్తున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు తరగతులు వింటున్నాను. ఆ తరవాత గ్రంథాలయ స్టడీహాలును ఉపయోగించుకున్నాను. 24 గంటలు వినియోగించుకునేందుకు సౌకర్యం కల్పించినందుకు కలెక్టర్‌కు ధన్యవాదాలు. గ్రంథాలయం ఉదయం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు ఉపయోగించుకుంటున్నాను. ప్రస్తుతం 24 గంటలు లైబ్రరీ సౌకర్యం కల్పించడంతో మరింత ముందుకు సాగేలా చదువుతాను. చదువుకునేందుకు కుర్చీ, ప్యాడ్, అన్ని వసతులతో కూడిన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

# ప్రతి ఏడాది ఆన్‌లైన్‌లో పంటల నమోదు

దస్తురాబాద్,: రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర, మార్కెటింగ్ సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో ప్రతి ఏడాది ఆన్‌లైన్‌లో పంటల నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపడుతున్నది. వానకాలంతో పాటు యాసంగి పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. దస్తురాబాద్ మండలంలో యాసంగి పంటలకు సంబంధించి నమోదు ప్రక్రియ ఇప్పటికే వందశాతం పూర్తి కాగా.. పంట లెక్క పక్కాగా తేలింది. గత ఏడాది కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. గత యాసంగిలో మండల రైతులు 5600 వేల ఎకరాల్లో పంటలు సాగు చేయగా, ఈ ఏడాదిలో 7649 వేల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. మండలంలో రైతు క్లస్టర్ పరిధిలో ఏఈవోలు సర్వే నంబర్ల వారీగా ఏ పంట వేశారో వివరాలు నమోదు చేశారు. దస్తురాబాద్ క్లస్టర్‌లో వరి 4201, మక్క 44, పల్లి 3, నువ్వులు 50, శనగ 5, పెసర 8 ఎకరాల్లో పంటలు సాగు చేయగా, రేవోజిపేట క్లస్టర్‌లో వరి 3112, నువ్వులు 5, ఆయిల్‌పామ్ 11, పచ్చిమిర్చి 3 ఎకరా ల్లో పంటలు సాగు చేశారు. మండలంలో మామిడి 128 , ఆయిల్ పామ్ 79 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు చేశారో ఏఈవోలు నమోదు చేసుకున్నారు. సేకరించిన వివరాలు యాప్‌లో అప్‌లోడ్ చేశారు. పంటలు ఎంత మొత్తంలో ఉత్పత్తి అవుతున్నది తెలుసుకోవడంతో పాటు సంబంధిత వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్ సదుపాయాలను కల్పించడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేయడానికి ఈ సర్వే వివరాలు దోహదపడుతాయి. యాసంగి సీజన్‌లో రైతులు వేసిన పంటల వివరాలు పూర్తిగా సేకరించాం. పంటల వివరాలు ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేశాం. గత ఏడాది కంటే ఈ ఏడాది యాసంగి పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. క్షేత్ర స్థాయిలో సేకరించిన వివరాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది.




# రోహిత్ జట్టు మారుతున్నాడా..



ఐపీఎల్ హిస్టరీలో ఛాంపియన్ టీం గా కొనసాగుతున్న ముంబై ఇండియన్స్ జట్టు యాజమాన్యం.. ఇటీవల షాకింగ్ నిర్ణయం తీసుకుంది అన్న విషయం తెలిసిందే. ఏకంగా ముంబై జట్టును ఛాంపియన్గా నిలిపిన కెప్టెన్ రోహిత్ శర్మ అర్థాంతరంగా సారాధ్య బాధ్యతలు నుంచి తప్పిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఇక ముంబై ఫ్రాంచైజీ తీసుకున్న నిర్ణయంతో రోహిత్ శర్మ అభిమానులు అందరూ కూడా షాక్ లో మునిగిపోయారు అని చెప్పాలి. అన్ని టీమ్స్ రోహిత్ లాంటి కెప్టెన్ కావాలనుకుంటే ముంబై మాత్రం అతన్ని తొలగించడం ఏంటి అంటూ విమర్శలు చేస్తున్నారు. ఇక మొన్నటి వరకు కెప్టెన్గా జట్టును ముందుకు నడిపించిన రోహిత్ శర్మ ఇక ఇప్పుడు ఏకంగా సాదాసీదా ఆటగాడుగానే జట్టులో ప్రస్తానాన్ని కొనసాగించబోతున్నాడు. కాగా రోహిత్ శర్మను సారధ్య బాధ్యతల నుంచి తప్పించిన ముంబై ఇండియన్స్ యాజమాన్యం.. అటు కొత్త కెప్టెన్గా హార్దిక్ పాండ్యాను నియమించింది. అయితే రోహిత్ శర్మను ఇక సారధ్య బాధ్యతల నుంచి తప్పించిన నేపథ్యంలో ఇతర టీమ్స్ అతన్ని దక్కించుకునేందుకు తెగ ఆరాటపడుతున్నాయి అన్న వార్తలు గత కొంతకాలం నుంచి సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారిపోతున్నాయి. ఐపీఎల్ ట్రేడింగ్ లో భాగంగా ముంబై ఇండియన్స్ కెప్టెన్ తమ టీం లోకి తీసుకోవాలని సంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ విషయంపై ఇటీవల క్లారిటీ వచ్చింది అని చెప్పాలి. రోహిత్ శర్మను ఇతర జట్లు ట్రేడ్ చేస్తున్నాయి అనే వార్తలను ముంబై ఇండియన్స్ జట్టు యాజమాన్యం ఖండించింది. రోహిత్ ను లేదా ఇతర సీనియర్ ప్లేయర్లను ట్రేడ్ చేయట్లేదని వారంతా తమతోనే ఉంటారు అంటూ స్పష్టం చేసింది. కాగా రోహిత్ ను చెన్నై, ఢిల్లీ, గుజరాత్ జట్లు ట్రేడింగ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయంటూ వార్తలు వచ్చాయి. కానీ ఇక ఈ విషయంపై ముంబై ఇండియన్స్ యాజమాన్యం స్పందిస్తూ ఇటీవలే క్లారిటీ ఇచ్చింది అని చెప్పాలి.

# మిచెల్ స్టార్క్‌కు రికార్డ్ ధర..



వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాను చాంపియన్ గా నిలిపిన ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ , పాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఎల్ వేలంలో చరిత్ర సృష్టించారు.. ఒకరు 20.50 కోట్లకు, మరోకరు రూ.24.75 కోట్లకు అమ్ముడుపోయారు.. దుబాయ్ లో జరుగుతున్న మినీ వేలంలో కమిన్స్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన రెండో ఆటగాడిగా నిలిచాడు.. హెూరాహెూరీగా సాగిన వేలం పాటలో కమిన్స్ ను సన్ రైజర్స్ హైదరాబాద్ రూ. 20.50 కోట్ల రికార్డు ధరతో చేజిక్కించుకుంది. వేలంలో కమిన్స్ కోసం సన్ రైజర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీలు హెూరాహెూరీ తలపడ్డాయి. ప్యాట్ కమిన్స్ కనీస ధర రూ.2 కోట్లు కాగా..

సన్ రైజర్స్, బెంగళూరు ఫ్రాంచైజీలు వేలంలో ఎక్కడా తగ్గకపోవడం తో పాట అమాంతం పెరిగిపోయింది. సన్ రైజర్స్ యజమాని కావ్యా మారన్ ఆసీస్ కెప్టెన్ కోసం ఎంత వరకైనా వెళ్లేందుకు సిద్ధమన్న సంకేతాలు పంపారు. దాంతో, చూస్తుండగానే కమిన్స్ రేటు రూ.20.50 కోట్ల మార్కుకు చేరుకుంది. ఆ తర్వాత ఆర్సీబీ వేలం నుంచి విరమించుకోవడంతో, ఈ ఆసీస్ చాంపియన్ కెప్టెన్ సన్ రైజర్స్ వశమయ్యాడు. ఐపీఎల్ లో ఇప్పటివరకు అత్యధిక ధర రికార్డు ఇంగ్లండ్ యువ ఆల్ రౌండర్ శామ్ కరన్ పేరిట ఉంది. 2023 సీజన్ కోసం శామ్ కరన్ ను పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ ఏకంగా రూ.18.5 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పుడా రికార్డును ప్యాట్ కమిన్స్ బద్దలుకొట్టాడు. తాజాగా ప్యాట్ కమిన్స్ రికార్డ్ ధరను అస్ట్రేలియా స్పీడ్ స్టర్ మిచెల్ స్టార్క్ బ్రేక్ చేశాడు.. కోల్ కోత నైట్ రైడర్స్ అతడిని ఏకంగా రూ.24.75 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ దక్కించుకుంది.

# అతని కోసం అన్ని కోట్లు అవసరమా



ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలో ఛాంపియన్ టీమ్స్ ఏవి అంటే ముంబై ఇండియన్స్ తో పాటు చెన్నై సూపర్ కింగ్స్ జట్ల పేరు చెబుతూ ఉంటారు క్రికెట్ ప్రేక్షకులు. అయితే ఇక ఐదుసార్లు టైటిల్స్ గెలిచిన ఈ రెండు టీమ్స్ కి అటు సోషల్ మీడియాలో ఫాలోవర్ల సంఖ్య కూడా కాస్త ఎక్కువగానే ఉంటుంది. అయితే ఒక్కసారి కూడా ఐపీఎల్ టైటిల్ గెలవలేకపోయినప్పటికీ.. ఇక ఈ రెండు టైమ్స్ తో పాటుగానే అభిమానులను సంపాదించుకున్న జట్టు ఏదైనా ఉంది అంటే అది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు అని చెప్పాలి. ప్రతి సీజన్లో భారీ అంచనాల మధ్య బరిలోకి దిగే బెంగళూరు టీం.. ఇక కీలకమైన మ్యాచులలో చేతులెత్తేసి నిరాశ పరుస్తూ ఉంటుంది. జట్టులో స్టార్ ప్లేయర్లు లేక ఇలా తడబడుతుంది అనుకుంటే పొరపాటే. ఎందుకంటే అంతర్జాతీయ క్రికెట్లో ఉండే మహామహా ప్లేయర్లు అందరూ కూడా ఆర్సిబి టీమ్ లోనే కనిపిస్తూ ఉంటారు. కానీ ఎందుకో ఆ జట్టుకు అదృష్టం అసలు కలిసి రావడం లేదు. గత ఏడాది కాస్త పటిష్టంగా కనిపించినప్పటికీ కీలకమైన మ్యాచ్లో చేతులెత్తేసి మళ్ళీ టైటిల్ రేస్ లో వెనుకబడిపోయింది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు. ఈ క్రమంలోనే 2024 ఐపీఎల్ సీజన్ కోసం అయినా పకడ్బందీ ప్లాన్స్ తో బరిలోకి దిగుతుందని అందరూ ఊహించారు. ఇక వేలంలో మంచి ప్రతిభ గల ప్లేయర్లను జట్టులోకి తీసుకుంటుందని అనుకున్నారు.

వెస్టిండీస్ స్టార్ ఫేసర్ అల్జారి జోసెఫ్ కోసం ఏకంగా 11.50 కోట్ల రూపాయలు ఖర్చు చేసి జట్టులోకి తీసుకుంది బెంగళూరు ఫ్రాంచైజీ. ఇక ఈ విషయంపై అభిమానులు మాత్రం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బౌలింగ్ లైనప్ సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్న ఆర్సిబి టీం.. మళ్లీ తప్పుడు నిర్ణయాలు తీసుకుంటుంది అంటూ కామెంట్లు చేస్తున్నారు ఫ్యాన్స్. అల్జారి జోసెఫ్ లాంటి బౌలర్ పై అంత పెద్ద మొత్తంలో వెచ్చించాల్సిన అవసరం ఏముంది అంటూ ప్రశ్నిస్తున్నారు. ఆర్సిబి ఏకంగా ఫ్యాన్స్ ను నిరాశపరచడమే పనిగా పెట్టుకుంది అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# ధోని జట్టులో చేరిన తెలంగాణ కుర్రాడు..



ఐపీఎల్-2024 సీజన్ కోసం మినీ వేలం జరిగిన సంగతి తెలిసిందే. దుబయ్ వేదికగా మంగళవారం జరిగిన ఈ వేంలో తెలంగాణకు చెందిన ఓ యువ ప్లేయర్‌కు లక్కీ ఛాన్స్ దొరికింది. సిరిసిల్ల జిల్లాకు చెందిన ఈ యువ వికెట్ కీపర్‌కు ధోని సారథ్యంలోని చెన్నై సూపర్ కింగ్స్ అవకాశం ఇచ్చింది. ఎంతోమందిని తీర్చిన దిద్దిన ధోనీ సారథ్యంలో ఆడడంతో ఈ యువ ప్లేయర్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అది కూడా ముఖ్యంగా వికెట్ కీపింగ్‌లో నైపుణ్యాలు నేర్చుకునేందుకు ఓ చక్కిన అవకాశం లభించింది. ఇంతకీ ఎవరు ఈ అబ్బాయి, స్వస్థలం ఎక్కడ, ఇంతకు ముందు కెరీర్ ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం.. అరవెల్లి అవనీశ్ రావు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తరపున ఆడుతున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామవాసి అయిన అవనీశ్ రావును చెన్నై జట్టు తన బేస్ ధర రూ. 20 లక్షలకే కొనుగోలు చేసింది. ఈ 18 ఏళ్ల వికెట్ కీపర్ తన హర్డ్ హిట్టర్ బ్యాటింగ్‌తోనూ మెరుపులు మెరిపించగలడు.అవనీశ్ వచ్చే ఏడాది జనవరి 19న దక్షిణాఫ్రికాలో ప్రారంభమయ్యే అండర్-19 ప్రపంచకప్ జట్టులో ఎంపికయ్యాడు. కాగా, ఈ ఏడాది నవంబర్‌లో జరిగిన అండర్-19 నాలుగు జట్ల టోర్నీలోనూ తన సత్తా చాటాడు. భారత్-ఏ తరపున బరిలోకి దిగిన అవనీశ్.. భారత్-బిపై 163 పరుగులతో దుమ్మురేపాడు. అలాగే, విజయ్‌హజారే ట్రోఫీలోనూ హైదరాబాద్ తరపున సర్వీసెస్‌పై లిస్ట్-ఏలో ఎంట్రీ ఇచ్చాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ ఇటు కీపింగ్, అటు బ్యాటింగ్ నైపుణ్యాలతో ఆకట్టుకుంటున్నాడు. ఈ యువ ప్లేయర్‌లోని ప్రతిభను గుర్తించిన చెన్నై సూపర్ కింగ్స్ టీం.. ఈ కుర్రాడిని సొంతం చేసుకుంది. చిన్ననాటి నుంచే క్రికెట్ పై ఇష్టం పెంచుకున్న ఈ యువ ప్లేయర్.. అండర్-19 క్రికెట్ ప్రపంచ కప్‌తోపాటు, ఐపీఎల్ 2024లో అడుగుపెట్టనుండడంతో రాజన్న సిరిసిల్లా జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# మినీ న్యూజిలాండ్ గా మారిన.. చెన్నై సూపర్ కింగ్స్ టీమ్?




ఐపీఎల్ హిస్టరీలో ఛాంపియన్ జట్టుగా కొనసాగుతున్న చెన్నై సూపర్ కింగ్స్ ప్రతి ఏడాది ఐపీఎల్ సీజన్లో కూడా టైటిల్ ఫేవరెట్ గానే బరిలోకి దిగుతూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే.ఇక ధోని తన కెప్టెన్సీ తో మ్యాజిక్ చేస్తూ జట్టును విజయ తీరాల వైపుకు నడిపిస్తూ ఉంటాడు. అయితే కొన్ని కొన్ని సార్లు టైటిల్ గెలవలేకపోయినప్పటికీ టైటిల్ రేసులో మాత్రం గట్టి పోటీ ఇస్తూ ఉంటుంది చెన్నై సూపర్ కింగ్స్. అయితే ఈ ఏడాది జరిగిన ఐపిఎల్ సీజన్లో చెన్నై టైటిల్ విజేతగా నిలిచింది అన్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు 2024 ఐపీఎల్ టైటిల్ ను గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుంది. అయితే మహేంద్ర సింగ్ ధోని ఎవరైనా ఆటగాడిని వేలంలో పోటీపడి జట్టులోకి తీసుకున్నాడు అంటే ఇక ఎంతో వ్యూహాత్మకంగానే వ్యవహరించి ఉంటాడు అని అభిమానులందరూ కూడా అనుకుంటూ ఉంటారు అని చెప్పాలి. అయితే ఇక ఇప్పుడు ఇటీవల జరిగిన వేలంలో కొంతమంది ఆటగాళ్ళను ధోని టీం లోకి తీసుకున్నాడు. దీంతో చెన్నై సూపర్ కింగ్స్ ఎంతో పటిష్టంగా కనిపిస్తుంది. ఈ క్రమంలోనే సీఎస్కే టీం గురించి ఒక ఆసక్తికర వార్త కూడా వైరల్ గా మారిపోయింది. చెన్నై జట్టు మినీన్యూజిలాండ్ టీం గా మారిపోయింది అంటూ కొంతమంది క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన వేలంలో చెన్నై జట్టు డారెల్ మిచెల్ ను 14 కోట్లు, రచిన్ రవీంద్రను 1. 80 కోట్లకు దక్కించుకుంది. ఇక వీరిద్దరి రాకతో చెన్నై జట్టులో ఉన్న కివీస్ ప్లేయర్ల సంఖ్య నాలుగుకు చేరింది. ఇప్పటికే డేవాన్ కాన్వే మిచెల్ శాంట్నర్ చెన్నై జట్టులో ఉన్నారు. వారికి తోడు ఇక ఇప్పుడు మరో ఇద్దరు చేరారు.

ఇక మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కోచ్గా న్యూజిలాండ్ కు చెందిన స్టీఫెన్ ఫ్లెమింగ్ ఉండడం గమనార్హం. దీంతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఇక ఇప్పుడు ఏకంగా మినీన్యూజిలాండ్ టీం గా మారిపోయింది అంటూ కామెంట్లు చేస్తున్నారు నేటిజన్స్. అయితే చెన్నై జట్టులో ఇంతమంది కివీస్ కు చెందిన వారు ఉన్నారు అంటే మీకు కూడా అదే అనిపిస్తుంది కదా.

# సిరీస్ సమం చేసిన సౌతాఫ్రికా..




రెండవ ODIలో దక్షిణాఫ్రికా 8 వికెట్ల తేడాతో భారత జట్టును ఓడించింది. తొలి వన్డేలో అద్భుతంగా గెలిచిన టీం ఇండియా రెండో మ్యాచ్‌లో ఘోర పరాజయం పాలైంది. టోనీ డి జార్జి ఆఫ్రికా తరుపున 119 పరుగులతో నాటౌట్ ఇన్నింగ్స్ ఆడాడు. జట్టును ఏకపక్ష విజయానికి నడిపించాడు. తొలుత బౌలింగ్‌లో అద్భుతాలు చేసిన దక్షిణాఫ్రికా ఆ తర్వాత బ్యాటింగ్‌లో సత్తా చూపి మ్యాచ్‌ను ఏకపక్షంగా గెలుచుకుంది. ఈ విజయంతో ఆఫ్రికా 1-1తో సిరీస్‌ను సమం చేసింది.తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 46.2 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 42.3 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆఫ్రికా తరుపున టోనీతో పాటు రీజా హెండ్రిక్స్ 52 పరుగుల ఇన్నింగ్స్ ఆడింది. టోనీ, హెండ్రిక్స్‌ల మధ్య తొలి వికెట్‌కు 130 పరుగుల భాగస్వామ్యం ఉంది. సెయింట్ జార్జ్ పార్క్‌లో జరిగిన మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా టాస్ గెలిచి మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. ప్రొటీస్ జట్టు బౌలర్లు కెప్టెన్ ఐడెన్ మార్క్రామ్ నిర్ణయాన్ని సమర్థిస్తూ టీమ్ ఇండియాను 211 పరుగులకు కట్టడి చేశారు. సాయి సుదర్శన్, భారతదేశం తరపున తన రెండవ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్నాడు. 7 ఫోర్లు, 1 సిక్స్‌తో సహా 62 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇది కాకుండా కెప్టెన్ కేఎల్ రాహుల్ 7 ఫోర్లతో 56 పరుగులు చేశాడు. ఇది కాకుండా, భారత జట్టులోని బ్యాట్స్‌మెన్ అందరూ విఫలమయ్యారు. ఈ సమయంలో ఆఫ్రికాకు చెందిన నాంద్రే బెర్గర్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు.

అదే పిచ్‌పై భారత జట్టు బ్యాట్స్‌మెన్ కష్టపడుతున్నట్లు కనిపించగా, ఆఫ్రికన్ బ్యాట్స్‌మెన్ ఏకపక్షంగా లక్ష్యాన్ని ఛేదించారు. ఆఫ్రికా తరుపున ఓపెనర్లు చేసిన టోనీ డి జార్జి, రీజా హెండ్రిక్స్ 130 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పగా, 28వ ఓవర్లో హెండ్రిక్స్ వికెట్ చేజార్చుకుంది. అర్ష్‌దీప్ సింగ్ భారత్‌కు తొలి విజయాన్ని అందించాడు. ఆ తర్వాత మూడో స్థానంలో వచ్చిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్ 5 ఫోర్ల సహాయంతో 36 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. టోనీ డి జార్జితో కలిసి రెండో వికెట్‌కు 76 పరుగుల (83 బంతుల్లో) భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. విజయానికి కొద్ది క్షణాల ముందు రింకు సింగ్ 42వ ఓవర్లో భారత్‌కు రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. సౌతాఫ్రికా తరపున నాంద్రే బెర్గర్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. ఈ సమయంలో, అతను 10 ఓవర్లలో 30 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో పాటు కేశవ్ మహరాజ్, బెరున్ హెండ్రిక్స్ తలో 2 వికెట్లు తీశారు. కాగా, లిజార్డ్ విలియమ్స్, కెప్టెన్ ఐడాన్ మార్క్రామ్ తలో 1తో విజయం సాధించారు.

# అదృష్టం అంటే ఇతనిదే..



ఇప్పటికే ఇండియాలో 2024 ఐపీఎల్ సీజన్ కు సంబంధించిన హడావిడి మొదలైంది. ఇక అన్ని ఫ్రాంచైజీలు కూడా టైటిల్ గెలవడమే లక్ష్యంగా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి.ఇక ఐపీఎల్ ట్రేడింగ్ లో భాగంగా ఇప్పటికీ కొన్ని టీమ్స్ ఇతర టీమ్స్ లోని ఆటగాళ్ళను సంప్రదింపుల ద్వారా తమ జట్టులో చేర్చుకున్నాయి అన్న విషయం తెలిసిందే. అయితే క్రికెట్ ప్రేక్షకులు అందరూ ఎదురు చూసిన ఐపీఎల్ మినీ వేలం ఇటీవలే ముగిసింది. దుబాయ్ వేదికగా జరిగిన ఈ మినీ వేలంలో ప్రేక్షకులు ఊహించిన దానికంటే సంచలనాలు నమోదయ్యాయి అని చెప్పాలి.

సాధారణంగా ఇక వేలంలో స్టార్ ప్లేయర్లు ఉంటే వారికి భారీ ధర పలకడం కామన్. అయితే ఈసారి మాత్రం ఏకంగా ఐపీఎల్ హిస్టరీ లోనే ఎవరు ఊహించని విధంగా భారీ ధర పలికారు కొంతమంది ప్లేయర్లు. అయితే మొదట ఆస్ట్రేలియా కెప్టెన్గా కొనసాగుతున్న ప్యాట్ కమిన్స్‌ను సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు మిగతా టీమ్స్‌తో పోటీపడి మరి 20.5 కోట్లకు సొంతం చేసుకుంది. అయితే ఐపీఎల్ హిస్టరీలో ఇదే భారీ దరగా నిలిచింది. కానీ ఈ విషయం గురించి అందరు చర్చించుకుంటున్న సమయంలోనే మరో సంచలనం నమోదయింది అని చెప్పాలి. ఏకంగా 24.75 కోట్లకు మరో ఆస్ట్రేలియా ప్లేయర్ భారీ ధర పలికాడు. అతను ఎవరో కాదు స్టార్క్. కోల్కతా నైట్ రైడర్స్ జట్టు అతన్ని ఇంత మొత్తంలో భారీ ధర చెల్లించి దక్కించుకుంది. దీంతో ఇక ఈ విషయం గురించి ప్రస్తుతం భారత క్రికెట్ ప్రేక్షకులు అందరూ కూడా చర్చించుకుంటున్నారు. ఒక ఆటగాడి కోసం మరి ఇంత ఎక్కువ మొత్తంలో పెట్టడమేంటి గురు అని అందరూ ఆశ్చర్యం లో మునిగిపోతున్నారు అని చెప్పాలి. అయితే వేలంలో 24.75 కోట్ల రూపాయలు దక్కించుకున్న స్టార్క్ వేసే ఒక్క బంతికి ఏడు లక్షల రూపాయల విలువ ఉంటుంది అని చెప్పాలి. ఎందుకంటే టోర్నీలో ప్రతి జట్టు లీగ్ దశలో 14 మ్యాచ్లు ఆడాల్సి ఉంటుంది. ఆ లెక్కన స్టార్క్ కు ఒక్కో మ్యాచ్ కు నాలుగు ఓవర్లు వేసిన ఇక 1.76 కోట్లు ఆర్జిస్తాడు. ఇక ఒక మ్యాచ్లో నాలుగో ఓవర్లు వేస్తాడు కాబట్టి ఒక్క ఓవర్ కు 44.19 లక్షలు వస్తాయి. అంటే ఒక్క బంతికి ఏకంగా 7.36 లక్షలు అర్జిస్తాడు స్టార్క్

# పాన్ షాప్ ఓనర్ కొడుకుకు జాక్‌పాట్.. ఎవరీ శుభమ్ దూబే



భారత క్రికెట్‌కు కాసుల వర్షం కురిపిస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో మంగళవారం ముగిసిన వేలం పలువురు అనామక క్రికెటర్లను కోటీశ్వరులను చేసింది.

తమ జీవితకాలంలో ఇంత డబ్బును కలలోనైనా చూస్తామా..? అనుకునే విధంగా నిరుపేద క్రికెటర్లపై డబ్బువర్షం కురిపించింది. ప్రతి సీజన్‌లోనూ ఫ్రాంచైజీలు సాధారణ క్రికెటర్లను కోటీశ్వరులను చేసినట్టే ఈ సీజన్‌లో కూడా అదేబాట పట్టాయి. వేలంలో రాజస్తాన్ రాయల్స్ రూ. 5.80 కోట్లతో దక్కించుకున్న బ్యాటర్ శుభమ్ దూబే ఈ జాబితాలో మొదటివరుసలో నిలుచునే క్రికెటర్..

ఎవరీ దూబే..

మహారాష్ట్రలోని విదర్భ తరఫున ఆడుతున్న దూబే స్వస్థలం నాగ్‌పూర్. అతడిది దిగువ మధ్యతరగతి కుటుంబం. దూబే తండ్రి బద్రిప్రసాద్ దూబే స్థానికంగా పాన్ షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చిన్నప్పట్నుంచి క్రికెట్ మీద మక్కువ పెంచుకున్న శుభమ్.. ఇదే కెరీర్ అనుకుని ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొని ఇవాళ టాక్ ఆఫ్ ది ఐపీఎల్‌లో ఒకడిగా ఎదిగాడు.

29 ఏండ్ల దూబే.. స్థానికంగా టోర్నీలు ఆడుతున్నా దేశవాళీలో ఎంట్రీ ఇచ్చింది మాత్రం రెండేండ్ల క్రితమే. 2021లో నిర్వహించిన సయ్యిద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (స్మాట్) లో భాగంగా మణిపూర్‌తో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకూ 20 టీ20లు ఆడిన అతడు..

37.30 సగటుతో 485 పరుగులు సాధించాడు. బంతిని బాదడంలో తనదైన నైపుణ్యం సాధించిన దూబే.. ఫినిషర్‌గా గుర్తింపు దక్కించుకున్నాడు. ఈ ఏడాది ముగిసిన స్మాట్ లో దూబే.. ఏడు మ్యాచ్‌లలో 222 పరుగులు చేసి అందరి దృష్టిలో పడ్డాడు. ఈ టోర్నీలో అతడి స్ట్రైక్ రేట్ ఏకంగా 187.28గా ఉంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**